# సూర్య

www.suryaa.com

## విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో.. ఖమ్మం రూరల్, ఏన్కూర్, వేంసూర్, సత్తుపల్లి రూరల్

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :

సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525



# సూర్య


www.suryaa.com

18వ వసంతంలోకి...




బుధవారం 26, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు


# హర హర మహాదేవ



భద్రాద్రికొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్ )- సర్వజనులకు శుభాలనిచ్చేవాడు శుభంకరుడైన శివుడు. దేవతలకూ దేవుడై మహాదేవుడయ్యాడు. క్షీరసాగర మధనంలో విషాన్ని తన గళంలో నిలిపిన శివుడు నిద్రిస్తే విషం ఒళ్లంతా వ్యాపిస్తుందని దేవతలు ఐదు జాముల పాటు ఆడిపాడి, శివుణ్ని మేల్కొనేలా చేసిన రోజే శివరాత్రి. శివపార్వతుల కల్యాణం, శివలింగోద్భవం కూడా ఇదే రోజున జరిగినట్టు శాస్త్రం చెబుతోంది. శివరాత్రి వేళ అభిషేకం, అర్చన, ఉపవాసం, జాగరణతో మంత్రాక్షరిని పఠిస్తే శివానుగ్రహం కలుగుతుందన్నది భక్తుల నమ్మకం. మాఘమాసంలో వచ్చే మహాశివరాత్రి శివుడికి అత్యంత ప్రీతికరమైన పండుగ. ఈ రోజు ఉపవాసం, జాగరణ చేస్తూ శివుడిని పూజిస్తారు. బిల్వపత్రాలతో పూజించి, అభిషేకం చేస్తారు. అమావాస్య ముందు రోజు అంటే కృష్ణపక్ష చతుర్దశి.

2వ పేజీలో...




8లో

## సృజనాత్మకతే వినూత్న ఆవిష్కరణలకు ఆధారం : గుండాల కృష్ణ

యస్.బి.ఐ.టి. లో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్ట్ ఎక్స్పో 2025

## సీతారామ ప్రాజెక్ట్ పనులపై

# మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి

- సత్తుపల్లి ట్రంకు భూసేకరణకు నిధులు ఇవ్వాలని సీఎంను కోరిన మంత్రి
- తక్షణమే స్పందించి రూ.50 కోట్లు విడుదలకు సీఎం రేవంత్ ఆదేశం
- నిధులు విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు
- ఏన్కూరు పూసగూడెం పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల
- పనులు వేగవంతం చేయాలని అధికారులకు తుమ్మల ఆదేశం
- సత్తుపల్లికి ఈ ఏడాది నీరు అందిస్తాం మంత్రి తుమ్మల వెల్లడి



ఖమ్మం (సూర్య బ్యూరో) : ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయని సీతారామ ప్రాజెక్టుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టించారు. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టును యుద్ధ ప్రతిదిన పూర్తిచేసేలా అనుక్షణం అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు. ప్రాజెక్టు పనుల్లో ఎక్కడా కూడా నిర్లక్ష్యం లేకుండా, ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ చూపుతున్నారు. సత్తుపల్లి ట్రంక్ (యాతాలకుంట టన్నెల్ ) భూసేకరణ కు సంబంధించి రూపాయల 80 కోట్లు పెండింగ్ లో ఉండడంతో ఈ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

2లో

- తెలంగాణలో మూడు స్థానాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు
- 140 మందికి పైగా అభ్యర్థుల నామినేషన్లు
- మూడు స్థానాల్లో బిజెపి పోటీ
- బరిలో లేని బిఆర్ఎస్
- మార్చి 3న ఓట్ల లెక్కింపు
- భద్రాద్రి జిల్లాల్లో 23 కేంద్రాలు ఏర్పాటు




# ఎన్నికల వేళాయె

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- భారత ఎన్నికల సంఘం ఫిబ్రవరి 27న తెలంగాణా లెజిస్లేటివ్ కౌన్సిల్‌లలోని మూడు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇది గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయుల నియోజకవర్గాల నుండి ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేసింది. తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు 140 మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గానికి మొత్తం 100 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి 17 మంది, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి 23 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన ఉపసంహరణకు ఫిబ్రవరి 13న ముగిసింది. తెలంగాణ శాసన మండలిలో ముగ్గురు సభ్యుల పదవీకాలం (ఒక గ్రాడ్యుయేట్, ఇద్దరు ఉపాధ్యాయుల నియోజకవర్గాలు) 2025 మార్చి 29 తో ముగియనుండడంతో ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

2లో



5లో

## భారీగా గంజాయి పట్టివేత

వాహనాలు సీజ్, నిందితుల అరెస్టు



2లో

## తక్షణ చికిత్స అందించిన 108 సిబ్బంది

సూర్య
www.suryaa.com



# హర హర మహాదేవ

మొదటి పేజీ తరువాయి

ఈ రోజు శివుడికి చాలా ఇష్టమైన రోజు. ప్రతీనెలలోనూ మాస శివరాత్రి వస్తుంది. అయితే ఏడాదికి ఒక్కసారి వచ్చే మహాశివరాత్రికి ఒక ప్రత్యేకత ఉంది. ఈ పర్వదినం చేసుకోవడం వెనుక పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. అయితే వీటిలో ఒక కథ ఎంతో ప్రాచుర్యం పొందింది. దాని ప్రకారం ప్రకారం ఫాల్గుణమాసం, కృష్ణపక్షంలో వచ్చే చతుర్దశి తిథిరోజున తొలిసారి మహాశివుడు జ్యోతిర్లింగ రూపంలో దర్శనమిచ్చాడని చెబుతారు. ఆనాటి నుంచి ఇదే తిథి నాడు శివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇదే రోజున శివుడు నిరాకారం నుంచి సాకార రూపం లో కనిపించాడని చెబుతారు. ఏడాదిలో వచ్చే శివరాత్రులలో మాఘమాసంలో వచ్చే శివరాత్రి చాలా గొప్పది. అందుకే దాన్ని మహాశివరాత్రి అని పెద్ద పండుగలా జరుపుకుంటారు. పండుగ అంటేనే మనకు పిండివంటలు గుర్తుకువస్తాయి. కానీ శివరాత్రి అంటే పిండివంటల పండుగ కాదు, మనసుకు పండుగ. ఉపవాసం ఉండి, రాత్రంతా జాగారణ చేసి శివుడి కోసం తపస్సు చేసే రోజు.

### శివాయ గురవే నమః

శ్రీ విష్ణురూపాయ నమశ్శివాయ నమశ్శివాయ సాంబాయ శాంతాయ పరమాత్మనే గురవే సర్వలోకానాం భిషజే భవరోగిణామ్ నిధయే సర్వవిద్యానాం దక్షిణామూర్తయే నమః
శివారాధన చేసేవారికి ఈ ప్రయోజనాలన్నీ సిద్ధిస్తాయి. నిరాకారము, సాకారము కూడా శివుడే. నిరాకార పరంజ్యోతికి సంకేతంగా శివలింగాన్ని అర్చిస్తాం. ఆ చంద్రశేఖరుడు తన పరతత్త్వాన్ని ప్రకటిస్తూ, భక్తులను అనుగ్రహించడానికి సాకారుడై అనేక రూపాలు ధరించాడు. దక్షిణామూర్తి, పంచముఖుడు, అర్ధనారీశ్వరుడు, ఆదికిరాతమూర్తి, పరివార మూర్తి, మృత్యుంజయమూర్తి, నటరాజు, అష్టమూర్తి, ఏకాదశరుద్రులు, పశుపతి ఇలా... ప్రతిరూపమూ, తత్త్వమూ దివ్యమే. ఆ శివమహాదేవుని నిత్యం దివ్యమంత్రాల వంటి నామాలను ఇలా స్మరిస్తారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 110 మందికి కంటి పరీక్షలు..





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )-** ప్రజలకు సేవ చేసే దిశలో ముందుండే లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వైరా కంటి ఆసుపత్రి వారి సహకారంతో మండల కేంద్రంలోని విజన్ కంటి పరీక్ష కేంద్రం వద్ద మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్ష శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కంటి వైద్య నిపుణులు కంటి పరీక్షల కోసం శిబిరానికి విచ్చేసిన 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 25 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలోనే లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట ఆధ్వర్యంలో ఉచితంగా శుక్లాల ఆపరేషన్ 25 మందికి చేయించడం జరుగుతుందని ప్రోగ్రాం చైర్మన్ దారా యుగంధర్ తెలిపారు. ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ రాసూరు వేణుగోపాలరావు, కక్కిరాల వెంకటేశ్వరరావు,కక్కిరాల రమేష్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# నారా సుశీలమ్మ చిత్రపటానికి కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి నివాళి




**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) -** జూలూరు పాడు గ్రామానికి చెందిన నారా వెంకట్, శీను, చలపతిల మాతృమూర్తి నారా సుశీలమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించారు. మంగళవారం ఆమె కుటుంబ సభ్యులు దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరై సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వెంకటరెడ్డి రమ్య కేబుల్ అధినేత నారా శ్రీను,వెంకట్,చలపతి లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, రామిశెట్టి నాగేశ్వరరావు,వేల్పుల నరసింహారావు,శిరంశెట్టి భూపతిరావు, నరసింహారావు,మాడుగుల నాగరాజు, అదిమల్ల సత్యనారాయణ, వరికూటి రామారావు,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేలాయే

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య పోలింగ్ జరగనుందని ఎన్నికల సంఘం తెలిపారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఇప్పటికే సంబంధిత నియోజకవర్గాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది.తెలంగాణలో ఖాళీగా ఉన్న మూడు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేయకూడదని బీఆర్ఎస్ నిర్ణయించగా, కాంగ్రెస్, బీజేపీ రెండూ పార్టీలు ఎన్నికలకు తమ అభ్యర్థులను నిలబెట్టాలని నిర్ణయించుకున్నాయి.మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ గ్రాడ్యుయేట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఆధీనంలో ఉండగా, ఉపాధ్యాయుల నియోజకవర్గాలు స్వతంత్రులచే ప్రాతినిధ్యం వహించబడుతున్నాయి. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా వి.నరేందర్ రెడ్డిని ప్రకటించింది, ఈ నియోజకవర్గానికి ప్రస్తుతం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.తెలంగాణ శాసన మండలిలో తమ ఉనికిని పెంచుకోవాలని చూస్తున్న బిజెపి ఇప్పటికే మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గానికి పారిశ్రామికవేత్త సి. అంజి రెడ్డిని ఎంపిక చేసింది. ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జీవన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ టీచర్స్ నియోజకవర్గానికి విద్యావేత్త మల్కా కొమరయ్యను బరిలోకి దింపాలని బిజెపి నిర్ణయించింది.వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి బీజేపీ టికెట్‌పై పులి సరోత్తంరెడ్డి పోటీ చేయనున్నారు.వరంగల్,ఖమ్మం, నల్గొండ జిల్లాలో సుమారు 200 ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 23 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 27న జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో 48 గంటల నిశ్శబ్ద వ్యవధి (సైలెన్స్ పీరియడ్ )అమలులో ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికలు ముగిసేవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ పనులపై మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి

మొదటి విడతగా రూ.50 కోట్లు నిధులు మంజూరు చేస్తే పనులు ప్రారంభమవుతాయని ప్రాజెక్టు కల సాకారం అవుతుందని సీఎంకు విన్నవించారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి నిధులు విడుదల చేసేలా ఆర్థికశాఖకు ఆదేశాలు జారీ చేశారు.

### రూ.50 కోట్లు విడుదల...


మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తక్షణమే సత్తుపల్లి ట్రంకు భూనిర్వాసితులకు రూ.50 కోట్లు చెల్లించేలా ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆర్థిక శాఖ 50 కోట్ల రూపాయలను భూసేకరణకు విడుదల చేసింది.

### సత్తుపల్లి గోదావరి జలాలు...

సీతారామ ప్రాజెక్ట్ పూర్తిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను తీసుకురావడమే తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల పలుమార్లు ప్రకటించారు. ఆయన లక్ష్యం దిశగా పనుల్లో రాజి లేకుండా నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. సీఎం రేవంత్ సత్తుపల్లి ట్రంకు భూసేకరణకు నిధులు మంజూరు చేయడంతో ఈ ఏడాది సత్తుపల్లి కి గోదావరి జలాలు అందిస్తానని మంత్రి తుమ్మల సీఎంకు హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్టు సత్తుపల్లి ట్రంకు కెనాల్ పూర్తయితే సత్తుపల్లి లో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది.ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల సీతారామ ప్రాజెక్ట పనులను వేగవంతం చేసేలా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే ఏన్కూరు, పూసగూడెం పనులను పరిశీలించారు పనులు నత్తనడకన సాగడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను మొత్తం 2022 మంది ఓటర్లు కాగా అందులో పురుషులు 1068 మంది మహిళలు 954 మంది ఉన్నారని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ 100% తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. 23 మండలాలకు గాను పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. రేపు కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల నందు ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి సామాగ్రిని తీసుకొని అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు, పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలోకి ఓటర్లను ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్ ద్వారా నిశితంగా పరిశీలించిన తర్వాతనే లోపలికి అనుమతించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం అత్యవసర వైద్య సహాయం అందించేందుకుగాను అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ అనంతరం అధికారులు పోలింగ్ సామాగ్రిని నిర్దేశిత పద్ధతి ప్రకారమే ప్యాకింగ్ చేసి నేరుగా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు చేరవేయాలి అన్నారు. నల్గొండ రిసెప్షన్ సెంటర్లో ఎవరికైతే డ్యూటీ వేసిన అధికారులు 27వ తారీకు ఉదయమే అక్కడికి చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు ఎవరిని అనుమతించరాదని, అంటే ఇష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించటం. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎలక్షన్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి అధికారి సుశీల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణ చికిత్స అందించిన 108 సిబ్బంది

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలం బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన బంక గోపయ్య సోమవారం రాత్రి బయ్యన్నగూడెం గ్రామంలో సైకిల్ మీద వెళుతూ అదుపుతప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. కాలు తుంటి ఎముక విరిగి నడవలేని స్థితిలో ఉండగా బుధవారం 108 సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన సత్తుపల్లి 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ, పైలట్ ఏకాంత్ తక్షణ చికిత్స అందించి పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కార్మికులు బ్యాంక్ అఫ్ బరోడా సేవలను వినియోగించుకోవాలి : జి .యం కృష్ణయ్య



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ లో పనిచేసే ఉద్యోగులు బ్యాంక్ అఫ్ బరోడా సేవలను వినియోగించుకోవాలని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య తెలిపారు. బ్యాంక్ అఫ్ బరోడాలో శాలరీ ఎకౌంటు కలిగి ఉన్న అధికారులకు, ఉద్యోగులకు బ్యాంక్ అఫ్ బరోడా వారు ప్రమాద బీమా కవరేజ్ పొడిగించారు. ఈ బీమా కవరేజ్ లో భాగంగా ఉద్యోగి వ్యక్తిగత ప్రమాదంలో మరణించిన కవరేజీ రూ. 1 కోటి (డ్యూటీ లో మరణిస్తే రూ 1.25 కోట్లు, యాక్సిడెంట్ డెత్ కవర్, జీతం ఖాతాకు లింక్ చేయబడిన రుపేయి డెబిట్ కార్డ్ పై కవరేజీ రూ.2 లక్షల వరకు, ప్రమాదము లో శాశ్వత వికలాంగుడు అయితే రూ 1 కోటి, ప్రమాదము లో తాత్కాలిక వికలాంగుడు అయితే రూ 75 లక్షల వరకు అదే విధంగా ఎయిర్ యాక్సిడెంట్ డెత్ కవర్ (డ్యూటీ లో లేనివారికి రూ.2 కోట్లు అలాగే డ్యూటీ లో ఉన్న వారికీ రూ.2.25కోట్లు) (గ్రూప్ ప్రమాద బీమా కవరేజ్ రూ.15 లక్షల వరకు అందిస్తుంది. కావున ఉద్యోగులు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు.

# కేంద్ర ప్రభుత్వానిది ద్వంద వైఖరి






### సంపన్న వర్గాలకు పెద్దపీట..సామాన్యునిపై పన్నుల మోత

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. సారయ్య

ఇల్లందు, సూర్య( మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వం సంపన్న వర్గాలకు పెద్ద పీట వేస్తు సామాన్యులపై పన్నుల మోత మోగిస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.సారయ్య అన్నారు.ఇల్లందు పట్టణ సిబిఐ పార్టీ సమావేశం స్థానిక విశ్రాావు భవన్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు సారయ్య మాట్లాడుతూ సామాన్యుడు వాడే ప్రతి వస్తువుకు జివిస్టీ పేరుతో పన్నులు కడుతూ లక్షల కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూరుస్తుంటే..సంపన్నులకు రాయితీలు ఇస్తూ లక్షల కోట్ల రూపాయల ధనాన్ని పెట్టుబడులుగా పెడుతూ, పేద వాడికి ఇచ్చే సాయాన్ని మాత్రం ఉచితాల పేరుతో ప్రచారం చేయడం తగదని సారయ్య అన్నారు.దేశంలో 120 కోట్ల మంది ప్రజలు కష్టపడుతుంటే సంపద అంతా కేవలం పదిమంది సంపన్నుల చేతుల్లో ఉందనీ, ప్రజా వ్యతిరేక విధానాలతో బడ్జెట్లను ప్రవేశపడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుకరణం చేస్తూ అందులో ఆదాయం వెతుక్కుంటుంది కేంద్ర ప్రభుత్వం అని వారు అన్నారు. కానీ కొన్న ప్రతి వస్తువుకు పన్ను కట్టే పేదవాడికి మాత్రం ఏం ఒరగడం లేదు ఈ పరిస్థితి మారాలి ఓటేసే రోజు వెయ్యి రూపాయల వైపు చూస్తే మీ భవిష్యత్తు అంధకారంలోకి పోయినట్లే అని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య,జిల్లా సమితి సభ్యులు బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాస శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు రాజారాం, వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, బొల్లి కొమరయ్య, కొరిమి సుందర్, చెరుకు సారయ్య, షేక్ వలి, కొత్తపల్లి సాంబ మూర్తి, నెల్లి కొమరయ్య, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకురాలు కమటం చంద్ర, బందం లక్ష్మీ, అలుగు సరిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచుకునేందుకు టాలెంట్ టెస్ట్ : సిపిఐ పట్టణ కార్యదర్శి





మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు ప్రభుత్వ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మణుగూరు లో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు,సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ హాజరై ఏఐఎస్ఎఫ్ టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్ పేపర్ ను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా సుధాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వంతో పాటు సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఈ టాలెంట్ టెస్ట్ ప్రతిఏటా నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వచ్చే బోర్డు ఎగ్జామ్స్ కు ముందస్తుగా ఇదొక ప్రాక్టీస్‌గా విద్యార్థులకు ఉపయోగపడుతుందని పదవ తరగతి పరీక్షలు జీవితంలో మొదటి మెట్టు లాంటిదన్నారు. ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ సాయి,నాగేంద్రబాబు ,మాజీ విద్యార్థి సంఘ నాయకులు ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు గద్దం వెంకటేశ్వర్లు, రాయల బిక్షం , మాజీ వార్డు మెంబర్ వజ్జా వెంకటేశ్వర్లు,ఎనెక కామరాజు ,పాఠశాలల అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

## బడ్జెట్‌పై ఫిబ్రవరి 28న జరిగే ప్రజాసంఘాల సదస్సును జయప్రదం చేయండి

### సీఐటీయూ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ మాయదారి బడ్జెట్ అని ఈ బడ్జెట్ ను సవరణ ద్వారా ఫైనాన్స్ సపోర్టు కల్పించి రైతు వ్యవసాయ కూలీ,కార్మికులకు కనీస వేతనాలు, కూలీ రేట్ల పెంపు, కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, ఉపాధి హామీకి రెట్టింపు నిధులు,విద్య వైద్యానికి నిధులు పెంచాలని సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐకేఎస్, సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 28న ఏలూరి భవన్ లో సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సు కు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ ముఖ్య వక్తగా పాల్గొంటారని సీఐటీయూ జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్ తెలిపారు. ఏలూరి భవన్‌లో మంగళవారం సీఐటీయూ మండల కమిటీ సమావేశం తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ శ్రామికులకు,ప్రజలకు నష్ట దాయకంగా ఉన్నదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పునరాలోచించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో కే మరియా, ఎస్ కే ఫాతిమా, సీ హెచ్ రాంబాయి, వెంకటమ్మ, జీ ఉమాదేవి, ఈసం పద్మ,లక్ష్మి,సత్యనారాయణ కోరి,భాద్రు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ మురళీకృష్ణకు ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్)– అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో సిస్టం ఆపరేటర్‌గా పనిచేస్తున్న కానిస్టేబుల్ మురళీకృష్ణ స్టేషన్ పరిధిలోని ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు అధిక సంఖ్యలో రికవరీ చేసినందుకుగాను మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సందర్భంగా ఎస్పీ ఆయనను అభినందించారు.

## శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన సిఐ అశోక్ రెడ్డి





అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని చింతిర్యాల గ్రామంలో దక్షిణ కాశీగా పేరుందిన శివాలయంలో ఈనెల 26, 27, 28 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న మహా శివరాత్రి మహోత్సవాల ఏర్పాట్లను మంగళవారం అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి పరిశీలించారు. ఆలయ పరిసరాలు, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలను సందర్శించి పలు సూచనలు చేశారు. దర్శనానికి వచ్చే సందర్శకులకు క్యూ లైన్లు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. చక్రతీర్థ స్నానాల రోజున గోదావరి నదిలో స్నానానికి అనుకూలంగా ఉండే ప్రదేశాలను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత, మహిళా సాధికారత వారోత్సవాలు

### గోడ పత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా సాధికారత పై ఈనెల 24 నుండి 28 వ తేది వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ప్రచురించబడిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు.ఆర్థిక అక్షరాస్యత సమాజంలో ప్రతి ఒక్కరికీ అవసరమని ముఖ్యంగా మహిళలు ఆర్థిక వ్యవహారాల్లో అవగాహన కలిగి ఉండడం ద్వారా త్వరితగతిన ఆర్థిక ప్రగతి సాధించవచ్చు అన్నారు.మహిళల కొరకు ఆర్థిక ప్రణాళిక, పొదుపు, నష్ట నివారణ చర్యలు, ఆర్థిక పరిపుష్టికి రుణాలు పొందడం తదితర అంశాలపై గృహిణులు, ఉద్యోగినులు, స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు, కళాశాల విద్యార్థినులకు అన్ని బ్యాంక్ శాఖలు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు బ్యాంక్ అధికారులు విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామిరెడ్డి, ఐడిఓసి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్ష చేస్తే వారిపై కఠినమైన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– జిల్లా పిసిపిఎన్డిటి బహుళ సభ్యుల సమూచిత అధికార కమిటీ సభ్యుల సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ స్పెషల్ బ్రాంచ్ పోలీస్ అధికారి నాగరాజు పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎల్ భాస్కర్ మాట్లాడుతూ టిసిపిఎన్‌డిటి ఆక్ట్ అమలు పరచడంలో తీసుకుంటున్న చర్యలు గూర్చి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కానింగ్ సెంటర్లను తనిఖీలు నిర్వహించి స్కానింగ్ సెంటర్ మీద నిఘ పెట్టి ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్ష చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫామ్ ఎఫ్ ను ప్రతి గర్భిణీ స్త్రీకి రికార్డ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎల్సీ విద్యా చందన ,జిల్లా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుకృత. ప్రోగ్రాం అధికారి డాక్టర్ చైతన్య, డెమో ఎండి ఫయాజుద్దీన్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ ను కలిసిన మల్లెమడుగు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**-పీఎం శ్రీ ఎక్స్ ప్లోజివ్ విజిట్ లో భాగంగా రాజ్ భవన్ సందర్శన**

**-కిచెన్ గార్డెన్ విధానాన్ని అభినందించిన రాష్ట్ర గవర్నర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థులు మంగళవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు.పీఎం శ్రీ పథకం క్రింద ఎక్స్ ప్లోజివ్ విజిట్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ల ప్రోద్బలంతో రాజ్ భవన్ ను విద్యార్థులు సందర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న కిచెన్ గార్డెన్స్ విధానం గురించి గవర్నర్ తెలుసుకున్నారు. పాఠశాలలో పండించే కూరగాయలతో మధ్యాహ్న భోజనం అందించడాన్ని గవర్నర్ అభినంది ంచారు.మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాజభవన్ పర్యటనకు గాను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఏర్పాట్లను చేశారు. విద్యార్థులు గవర్నర్ కు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థులు గీసిన గవర్నర్ చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. రాజ్ భవన్ ను విద్యార్థులకు పూర్తిస్థాయిలో చూపించేలా గవర్నర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గవర్నర్ ఆదేశాల మేరకు పిల్లలకు అధికారులు రాజ్ భవన్ ను పూర్తిగా చూపించారు. గవర్నర్ ను కలిసిన విద్యార్థులు రాజ్ భవన్ లో చాలా సంతోషంగా గడిపారు.అనంతరం రాష్ట్ర గవర్నర్ ను విద్యార్థిని విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, జిల్లా యంత్రాంగం ఘనంగా సత్కరించింది.ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ అధికారి రామకృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ వేణి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వాలని ఉపాధ్యాయులకు వినతి

**-పులి సరోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా జోరుగా బిజెపి ప్రచారం**



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం- నల్గొండ- వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని మధిర ఎర్రుపాలెం మండలంలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, గురుకుల కేజీబీవీ పాఠశాలలో సందర్శించి ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు కోసం విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై గలమెత్తె నాయకుడు పులి సర్వోత్తమ్ రెడ్డి నీ గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో తపస్ నారాయ ణపేట జిల్లా అధ్యక్షులు, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ షేర్ కృష్ణారెడ్డి మదిర నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ వెంకటేశ్వరరావు, నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ,ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజనీ కృష్ణ,మధిర అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,మధిర పట్టణ అధ్యక్షులు శివరాజు సుమంత్ ఎర్రుపాలెం మండలం అధ్యక్షులు నూతక్కి నరసింహారావు, పాపట్ల రమేష్, గడ్డం శ్రీహరి,కుంచం కృష్ణారావు, దేవరకొండ కోటేశ్వరరావు, మార్సకట్ల స్వర్ణకార, కత్తి రవి, దాసరి సాయి, పగడాల నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళ స్థలాల సాధన కోసం దశలవారిగా ఆందోళనలు

**-మూడు జర్నలిస్ట్ యూనియన్ల నిర్ణయం**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నియోజకవర్గంలోని ఇళ్ల స్థలాల సాధన కోసం దశలవారిగా పోరాటమే ఏకైక మార్గమని జర్నలిస్టు యూనియన్లు నిర్ణయించాయి. రాష్ట్రప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు యూనియన్ల స్టీరింగ్ కమిటి సమావేశం మంగళవారం ఖమ్మం నగరంలోని టిఎన్ జివో భవనంలో జరిగింది.ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాల కోసం గత ప్రభుత్వం భూమి కేటాయించినప్పటికి జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటికి భూమిని కేటాయించే విషయంలో ప్రసుత్త ప్రభుత్వం తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా ఉద్యమమే శరణ్యమని మూడు యూనియన్లు భావించాయి.గత ప్రభుత్వంలో మంత్రివర్గ సమావేశం తీర్మాణం చేసి జివోలు జారీ చేసినప్పటికి ప్రస్తుత ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం అభిప్రాయ పడింది.హైద్రాబాద్ లోని జవహర లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సోసైటి కి సంబంధించిన విషయంలో సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును ఖమ్మం సోసైటికి అన్వయించి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఈ సమావేశం అభిప్రాయపడింది.జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి కేటాయించేందుకు ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు ఉద్యమబాట పట్టాలని నిర్ణయించాయి. అందులోభాగంగా మార్చి మొదటి వారంలో మూడు యూనియన్లు, స్థంభాద్రి హౌజింగ్ సోసైటి ఆధ్వర్యంలో విస్త్రత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ తరువాత దశలవారి ఆందోళనకు వెళ్ళాలని ఈ సమా వేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది.ఈ విషయాన్ని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల ద్రష్టికి తీసుకెళ్ళీన తరువాత ఆందో ళన బాట పట్టాలని మూడు యూని యన్లు ఏకగ్రీవంగా తీర్మాణించాయి. జర్నలిస్టుల కు ఇళ్ళ స్థలాలే సాధనే ఏకైక ఏజెండాగా పోరుబాట పట్టుతామన్నారు. టియుడ బ్ల్యుజె ఐజెయు ఎలక్ట్రాకిన్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంక ్ టావ్ అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, స్థంభాద్రి హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వై సాంబశివరావు, టిజెఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు శెట్టి రజనీకాంత్ ,టిడబ్ల్యుజెఎఫ్ నుంచి రాము పాల్గొన్నారు.

# భారీగా గంజాయి పట్టివేత

**-వాహనాలు సీజ్, నిందితుల అరెస్టు**




**ఖమ్మం (సూర్య బ్యూరో)**
గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసిన సంఘ టన మంగళవారం చోటుచేసుకుంది. రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో చేగొమ్మ క్రాస్ రోడ్డు లో కూసుమంచి ఎస్. ఐ తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేస్తుండగా సుమారు 8.30 గంటల సమయంలో కూసుమంచి వైపు నుండి ఖమ్మం వైపుగా మరిపెడబంగ్లా మీదుగా పూణే వెళ్ళటానికి వస్తున్న ఒక కారు టి.ఎస్10 ఈ.జే-10\7860 నెంబర్ గల మహీంద్రా ఎక్స్ యు వి.500 కారు అనుమానస్పదంగా కనపడగా అట్టి కారుని తనిఖీ చేయగా అట్టి కారులో ఇద్దరు వ్యక్తులుతో ఉండి దానిలోపాల 8బస్తాలు లో 90 పాక్కెట్ లు గంజాయి లభ్యమందని తెలిపారు. పంచనామా నిర్వహించి నిందితులైన పల్లపు రఘు తండ్రి పేరు: ఎల్లయ్య,, మమ్మద్ ఖాజా పాషా తండ్రి పేరు: దస్తగిరి, అను వారు కారు ట్రావెల్స్ ను నడుపుతూ కారుల ద్వారా ఒరిషా లోని బాబు, సుబ్బ రామాంజనేయులు వద్ద నుండి గంజాయిని తక్కువ రేట్ కి కొనుగోలు చేసి పూణేలోని సొహైల్ అనే అతనికి ఎక్కువ లాబాలకు అమ్ముకొనుచు దీనినే వ్యపారంగా చేసుకున్నారన్నారు.వారి దగ్గర నుండి 178.870 కే.జీ ల గంజాయి సుమారు రూ. విలువ రూ.89,43,500/- టి.ఎస్10-ఈ.జే7860 మహీంద్రా ఎక్స్ యు వి500 కారు , 41 గ్రాముల బంగారపు వస్తువులు,నగదు రు.9000/- రూపాయలు ,మొబైలు ఫోన్లను-3 స్వాధీనం చేసుకున్నారు.నిందుతులు,పల్లపు రఘు తండ్రి పేరు: ఎల్లయ్య, వయస్సు: 36సం:లు, కులం: వడ్డెర, వృత్తి: కారు ట్రావెల్స్ బిసినెస్, నివాసం.5-113/4, బుద్దనగర్, బోడుప్పల్, హైదరాబాద్ , మందపల్లి గ్రామము, చిన్నకోడూరు మండలం, సిద్ధిపేట జిల్లా, మమ్మద్ ఖాజా పాషా, తండ్రి పేరు: దస్తగిరి, వయస్సు: 29సం:లు, కులం: ముస్లిం, వృత్తి: కారు డ్రైవరు, నివాసం: వెంకటాద్రిపాలెం గ్రామం, మిర్యాలగూడెం మండలం, నల్లగొండ జిల్లా బాబు ఓరిషా సుబ్బు ,సుబ్బరాజురామాంజనేయులు ,సొహైల్ పూణే ఉన్నారు.

# భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగవద్దు

**-నీలాద్రిలో ఉత్సవ ఏర్పాట్లు పరిశీలన, - మట్టా దయానంద్ విజయ్ కుమార్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
మహా శివరాత్రి సందర్భంగా నీలాద్రి సన్నిధిలో జరిగే మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పరిశీలించారు. శివరాత్రి పర్వదినాన వేలాదిగా తరలివచ్చే భక్తులకు సౌకర్యాల ఏర్పాట్లను పరిశీలించి దేవాదాయ శాఖ ఈవో రమణ, నీలాద్రి కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, ఆడువారికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల రాకపోకలకు వాహనాలకు అసౌకర్యం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట ఏర్పాట్లను పరిశీలించారు. నీలాద్రి ఆలయంలో పరమశివునికి ప్రత్యేక పూజలు జరిపి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు సూచించారు. వేలాదిగా తరలివచ్చే భక్తుల అవసరాలకు తగ్గట్లుగా అన్ని రకాల ఏర్పాట్లను చేయాలని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని సూచించారు. బోధనకు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో 14 అడుగుల రుద్రాక్షలతో రూపొందించిన శివలింగ స్వరూపాన్ని దర్శించారు. విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం




**వైరాసూర్యమేజర్ న్యూస్::**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5బీవ వార్డు లో నివాసం ఉంటున్న సీనియర్ సిటిజన్ మిట్టపల్లి కుమారస్వామి అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందారు అతని నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు వారి భార్య మిట్టపల్లి వరలక్ష్మి కుమారుడు సుదర్శన్ కుమార్ బంధువులు గజ్జల కృష్ణమూర్తి మైలవరపు సుభాషిని ఖమ్మం నేత్రనిధికి కుమార్ స్వామి నేత్రాలను ఇచ్చేందుకు ముందుకు వచ్చారు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో వారు అంగీకరించారు దీంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్ర నిధి వారు నేత్రాలను సేకరించారు నేత్రదానంకు సహకరించినందుకు కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో వనమా మల్లికార్జునరావు మిట్టపల్లి కిరణ్ కుమార్ గజ్జల కృష్ణమూర్తి రాయపూడి వెంకటేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# నీటి ఎద్దడికి గురైన మొక్కజొన్న పంటల పరిశీలించిన అధికారులు

## – అన్నదాతల ధర్నాకు స్పందించిన అధికారులు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**





మండల పరిధిలోని నారాయణపురం మేజర్ కాల్వ కింద నీటి ఎద్దడికి గురైన మొక్కజొన్న పంటలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర, నీటిపారుల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తమ్మర వెంకటేశ్వర్లులతో కలిసి మంగళవారం రైతుల పంట పొలాలను పరిశీలించారు. నారాయణపురం గ్రామంలోని మొక్కజొన్న పంటల పరిస్థితుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆలస్యంగా సాగు చేసిన మొక్కజొన్న పంటలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందితే తమకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. వారాబంధి విధానంతోపాటు తమ పంటలను నీటి ఎద్దడి లేకుండా కాపాడుకోవడానికి అదనంగా ఒకటి రెండు రోజులు సాగునీరు సరఫరా చేయాలని రైతులు అధికారులను కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ మొక్కజొన్న పంటలకు సాగునీరు అదే విధంగా కృషి చేసేందుకు జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. నీటి ఎద్దడి వల్ల పంట వడలినట్లు అనిపిస్తే 2% యూరియా ద్రావణాన్ని పిచికారి చేయాలని సూచించారు. పంటలకు ఎరువుల వినియోగంలో యూరియా అవసరం ఉన్న మేరకే వాడాలన్నారు. వ్యవసాయ భూముల్లో అధికంగా బాస్వర నిల్వలు ఉన్నాయని, పైపాటుగా మాత్రమే కాంప్లెక్స్ ఎరువులు వినియోగించాలన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం లో అర్హులైన రైతుల ఫిజికల్ వెరిఫికేషన్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఏఈఈ ఏడుకొండలు, ఏఈఓ లు షేక్ హుస్సేన్ సాహెబ్, నాగినేని నాగసాయి, రైతులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య తీర్చాలి

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**








భూమిపై ప్రతి జీవి బ్రతకడానికి ప్రాథమిక అవసరం నీరే. కాని ప్రతి ఏటా వేసవికాలం సమీపించడంతో ఎండల తీవ్రత పెరిగి భూగర్భ జలాలు అడుగంటుతాయి. ఈ ఏడాది ఎండల తీవ్రత అధికంగా ఉంటాయని వాతావరణ అధ్యయనాలు పేర్కొంటున్నాయి. మధిర నియోజకవర్గంలో నీటి ఎద్దడి సమస్య గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రతరం అవుతుంది. వేసవిలో ఉష్ణోగ్రత అధికమవడంతో ప్రజలకు నీరందించే బావులు మరియు బోర్లలో నీరు అడుగంటి గ్రామాలలో, పట్టణాలలో నీటి సరఫరా స్తంభించి త్రాగునీరు మరియు మానవ కార్యకలాపాలకు సరిపడా నీరందక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటికి తాగునీటిని అందివ్వడానికి ప్రతిష్టాత్మకంగా కేంద్ర ప్రభుత్వం జలశక్తి అభియాన్, రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు లభించడం లేదు. గ్రామాల్లో మహిళలు మంచినీటి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని ప్రాంతాలలో నీటిని ట్యాంకర్ల ద్వారా కొనుక్కునే పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో మహిళలు తాగునీటి కోసం మండల కేంద్ర ఆఫీసుల, పంచాయతీ ఆఫీస్ మరియు రోడ్ల వద్ద బిందెలతో ఆందోళన చేసిన సంఘటనలు ఎదురవుతున్నాయి. ఏటా తాత్కాలిక చర్యలతో ఉపశమనాన్ని కలిగిస్తున్న అధికారులు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోకపోవడంపై నీటి సమస్య ప్రతిసారీ ఎదురుకావడం జరుగుతుంది. ఎమ్మెల్సీ పంచాయతీ మున్సిపాలిటీ ఎన్నికల సమీపిస్తున్న వేళ ప్రభుత్వాలు ప్రజల అవసరాలు పట్టించుకోక రాజకీయంగా ఎలా ముందుకెళ్లడమనే అంశంపైనే దృష్టి సారిస్తున్నారు. వీటికన్నా ముఖ్యం కాలానుగుణంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలానే విషయాన్ని పాలకులు గుర్తెరగాలి. గ్రామీణ మరియు పట్టణ తాగునీటి సమస్యను నుండి కాపాడడానికి అధికారులు మరియు ప్రజాప్రతి నిధులు క్షేత్ర స్థాయిలో తక్షణం స్పందించి తాగునీటి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని ప్రజలు రాజకీయ విశ్లేషకులు కోరుచున్నారు.

# నరసింహులగూడెం లిఫ్ట్ ఫేస్ 2 పనులు పూర్తి

## – ఆయకట్టు గ్రామాలకి నీటి విడుదల.....

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



కూసుమంచి మండలంలోని పాలేరు రిజర్వాయర్ పరిధి నరసింహుల గూడెం లిఫ్ట్ ఫేస్ 2 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో పాటుగా మోటారు మరమ్మతుల పనులను మంగళవారం పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ పరిశీలించారు. రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు నీటి పారుదల శాఖ డిఈ బాణాల రమేష్ రెడ్డి పర్యవేక్షణలో లిఫ్ట్ పునరుద్ధరణ పనుల్లో భాగంగా నూతన 500 కేవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను అమర్చారు. బుధవారం మధ్యాహ్నం సమయంలోగా సంబంధిత పనులను పూర్తి చేసి,మోటార్ లను ఆన్ చేసి నీటిని విడుదల చేయనున్నట్లు రమేష్ రెడ్డి రైతులకి తెలిపారు. లిఫ్ట్ ద్వారా నీరు విడుదలైతే ఆయకట్టు పరిధిలోని కూసుమంచి,జీళ్ళచెర్వు, చేగొమ్మ, కిష్టాపురం గ్రామాలకి లబ్ధి చేకూరుతుంది. ఈ కార్యక్రమంలో డిఈ రత్నకుమారి,ఏఈ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చికి గిట్టుబాటు ధర ఇవ్వాలని ఎంపీకి వినతి

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని కర్ణవల్లిలో తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి కలిసి వ్యవసాయ సమస్యలపై చర్చించి ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని మిర్చిని మార్క్ఫైడ్ నాఫెడ్ సంస్థల ద్వారా క్వింటాల్కి 25వేల రూపాయలతో కొనుగోలు చేయాలని నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని వ్యవసాయానికి కేంద్ర బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని తదితర సమస్యలపై పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కళ్యాణపు కృష్ణయ్య, నల్లమోతు మోహన్ రావు, అయినాల రామలింగేశ్వర రావు, అయిలూరి రామిరెడ్డి, కట్టా దుర్గారావు, అయిలూరి సత్యనారాయణరెడ్డి, బొగ్గుల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ముదిగొండ మాజీ ఎంపీపీ...

## –సామినేని హరిప్రసాద్‌ను పరామర్శించిన తల్లాడ మాజీ ఎంపీపీ....

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్**



ముదిగొండ మండల మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి సామినేని నాగమణి ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో మరణించారు..విషయం తెలుసుకున్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ గృహాన్ని సందర్శించి హరి ప్రసాద్ సతీమణి నాగమణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిత్రుడు, సహచరుడు హరిప్రసాద్ ను దొడ్డ శ్రీనివాసరావు గుండెలకత్తుకొని ఓదార్చారు. అధైర్య పడవద్దని,ధైర్యం కల్పించారు. అయితే కీర్తిశేషులు నాగమణి చిన్న వయసులోనే మరణించడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో తల్లాడ సొసైటీ అధ్యక్షులు,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్,ఆ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, బీసీ నాయకులు గొనా వేలాద్రి. తదితరులు ఉన్నారు..

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి!

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**




త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పక్షాన నిలిచేందుకు శ్రేణులు సిద్దం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఐ మండల సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమాలు బోనకల్ మండలానికి ఘనమైన చరిత్ర ఉందని అన్నారు. అమరుల ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలలో పోటీలో ఉండాలన్నారు. స్థానిక జెడ్పిటిసి ఎన్నికల్లో మిత్రపక్షాలకు గెలుపులో భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండానే అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేది సిపిఐ మాత్రమేనని, పార్టీ శ్రేణులు గ్రామాల్లో కొత్త శాఖల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి, తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు, ఆకెన పవన్, తూము రోషన్ కుమార్, జక్కుల రామారావు, గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలి.......

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు**
**-నీటి వనరుల వివరాలను రికార్డుల ప్రకారం పటిష్టంగా నమోదు చేయాలి,**
**-ఎల్.ఆర్.ఎస్. పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. పై నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, టౌన్ ప్లానింగ్, సుడా, కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ప్రాసెస్ చేసి పరిష్కరించాలని, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల వద్ద అధికంగా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను 3 దశలలో స్క్రూటినీ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ భూములు, కోర్టు కేసులు, నీటి వనరుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. పరిధిలో లేకుండా క్లియర్ గా ఉన్న భూముల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ఆమోదించాలని తెలిపారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీకి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు వారి సిబ్బందికి ఎల్.ఆర్. ఎస్. దరఖాస్తుల స్క్రూటిని కోసం ప్రతిరోజు లక్ష్యాలు నిర్దేశించాలని అన్నారు. అవసరమైన సిబ్బందిని డిప్యూట్ చేసుకుని లక్ష్యం పూర్తి చేయాలని తెలిపారు.మన దగ్గర ఉన్న సమయంలో పెండింగ్ ఎల్.ఆర్ .ఎస్. దరఖాస్తుల స్క్రూటిని ఎలా పూర్తి చేయాలో పక్కా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. టౌన్ ప్లానింగ్, రెవె న్యూ, నీటిపా రుదల శాఖ అధికారులతో 14 బృందాలు ఏర్పాటు చేయా లని, ప్రతి బృందానికి రోజుకు లక్ష్యాలు నిర్దేశించుకుని పని చేయాలని అన్నారు. ఎల్.ఆర్. ఎస్. కు అవసరమైన మేర లాగిన్ లు రెవెన్యూ , నీటిపారుదల శాఖ వారీగా చేయాలని, అవసరమైన సిబ్బంది డిప్యూ టేషన్ కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ చేసే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో నీటి వనరుల బఫర్ జోన్, ఎఫ్.టి. ఎల్. లో ఉండవద్దని అన్నారు. పట్టణంలో నాలాల ఆక్రమణ కాకుండా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిశీలించాలని, లేఅవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అప్రోచ్ రోడ్డు, ప్లాట్ల మధ్య రోడ్డు సరిగా ఉండే విధంగా చూడాలని అన్నారు. సమీక్ష లో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వ యంతో దరఖాస్తులను ఫాస్ట్ ట్రాక్ చేయాలని అన్నారు. ఈ సమా వేశంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఆర్.ఐలు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు......

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ**
**-త్రాగునీటి సరఫరా, విద్యుత్ సంబంధిత మరమ్మత్తులు ఏదైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలి**
**-రంజాన్ మాసం ఉపవాస దీక్షలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి**
**-రంజాన్ మాసం ప్రశాంతంగా నిర్వహణకు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్లు**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రశాంత వాతావరణంలో పవిత్ర రంజాన్ మాసం నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో రంజాన్ మాసం ప్రశాంత వాతావరణం లో నిర్వహణకు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ సునీల్ దత్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచన లు జారీ చేస్తూ, రంజాన్ మాసం ప్రశాంతంగా, శాంతియుత వాతావం ణంలో జరుపుకోవాలని ముస్లిం ప్రతినిధులకు సూచించారు.ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మసీదు దగ్గర త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని,త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దని, రంజాన్ మాసం సందర్భంగా సమయానుకూ లంగా నీటి సరఫరా చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని, సాయంత్రం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మసీదు చుట్టు ప్రక్కల ఉన్న వీధిలైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, రంజాన్ పర్వదినం నాడు ఈద్గా వద్ద చెత్త తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో లిపోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ రంజాన్ మాసం నేపథ్యంలో పటిష్ట బందోబస్తు చేయడంతో పాటు, ఎక్కడా కూడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ శాఖ దృష్టికి తీసుకొని రావాలని, ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీఓలు నరసింహారావు, ఎల్. రాజేందర్, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**-సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్**



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**
ఈ నెల 27న రాష్ట్రంలో జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పట్టభద్రులు ఏంఎల్సీ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వంద శాతం ఓటు హక్కు వినియోగించుకుని ఆదర్శంగా నిలవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మ ర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మంలోని నిర్వహించిన రౌండ్ టబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువుకున్నవారు, మేధావులు మాత్రమే ఓటు వేసేందుకు అవకాశం వున్నందున మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని సూచించారు. గతంలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కొంతమంది ఓట్లు చెల్లుబాటు కాలేదని చెప్పారు. అవగాహన లేకపోవడం , ఓట్లు వేయడం తెలియక పొరపాట్లు చేయడం వల్ల వారు వేసిన ఓట్లు చెల్లుబాటు కాకుండా పోయాయని తెలిపారు. ఈ సారి అలా కాకుండా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తగిన చర్యలు తీసుకొని ఓటు వృధా కాకుండా చూసుకోవాలని సూచించారు. ప్రాధాన్యత క్రమంలో ఓటు వేసే అవకాశం ఉన్నందున తమ ఇష్టం ఉన్నా వారికి ఓటు వేసేలా అంకెలు వేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వేసిన నెంబర్ వేయకుడధని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం 4 గంటల వరకు ముగుస్తుందని తెలిపారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాటి వరంగల్ ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినందున నిర్భయంగా వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడారు ఈ కార్య క్రమంలో SK. ఫిరోజ్, కౌసర్ ఫాతిమా, షాజియా, ప్రశాంతి, సౌజన్య, వీరయ్య, గోపి, హాజీ, రాధా, సతీష్, సబియా, దీప్తి, ధనలక్ష్మి, సంధ్యా, సాయి హర్షిత్, స్టీఫెన, దివ్య ప్రభా, రేణుక, సంతోషి, కల్పన, ఉష. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయం జరిగేలా త్వరలోనే చర్యలు తీసుకుంటాం...

**- సింగరేణి శైలో బంకర్ బాధితుల ధర్నా శిబిరాన్ని సందర్శించిన ఎం.పీ రామ సహాయం,ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మండలం పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి సమీపాన సింగరేణి సంస్థ నిర్మించిన ట్రైన్ లోడింగ్ పాయింట్ (శైలో బంకర్) విడుదల చేసే కాలుష్యానికి వ్యతిరేకంగా గత 15 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి,తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు సందర్శించారు.కాలుష్య బాధ్యత అంబేద్కర్ నగర్ కాలనీవాసులు అందించిన వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల ఉసురుతీస్తున్న సింగరేణి కాలుష్య తీవ్రతను జిల్లా ముగ్గురు మంత్రాలతో చర్చించి ముఖ్యమంత్రికి నివేదికను అందజేసి కాలనీ ప్రజలకు న్యాయం జరిగేలా త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మారోజు శ్రీను, పాలకుర్తి నాగేశ్వరరావు, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి రాజు, పాలకుర్తి ప్రభుదాసు, పాలకుర్తి ప్రభాకర్, కొండ నాగరత్నం, వాడపల్లి నాగమణి, వాడపల్లి అరుణ, రామాల నాగమణి, ఎస్.కె జాన్ బి, చల్లా ఏసమ్మ, కమలమ్మ, పాలకుర్తి ప్రవీణ్, తాళ్ల నాగేంద్ర, బర్రెగడ నరేంద్ర, అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతే వినూత్న ఆవిష్కరణలకు ఆధారం- గుండాల కృష్ణ

## - యస్.బి.ఐ.టి.లో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రాజెక్ట్ ఎక్స్పో 2025










**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వినూత్న ఆవిష్కరణలు సృజనాత్మకతతోనే రూపు దిద్దుకుంటాయని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్పో- 2025 విద్యార్థు లలోని సృజనాత్మకతను వెలికితీ సిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భ ంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఇన్నోవెస్ ంట్రిక్ డైరెక్టర్ రాజశేఖర్ తో





పాటు కృష్ణ జ్యోతి ప్రజ్జల్వస అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఒక మంచి ఆలోచనకు ప్రాజెక్ట్ రూపం అందించేందుకు ఉన్న దశలను వివరిస్తూ, విద్యార్థులలోని సృజనాత్మకతకు కావలసిన సహాయ సహకారాలను అందించటంలో తమ కళాశాల ముందుంటు ందని వారు తెలిపారు. తదనంతర కార్యక్రమంలో తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకొని వారిలో స్పూర్తిని నింపారు.తమ కళాశాలలోని ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ నిరంతరం విద్యార్థులతో మమేకమై వారి ఆలోచనలను పదును పెట్టి నేడు ప్రాజెక్టగా తీర్చి దిద్దామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఇటువంటి ప్రాజెక్ట ఎక్స్పోలు విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.ఆ దశాబ్దంలో స్టార్ట్ పేరిట ఎన్నో కొత్త కంపెనీలు పుట్టుకు రావటానికి ప్రాధాన కారణం ఈతరం విద్యార్థులలోని వినూత్న ఆలోచనలేఅని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. అటానమస్ హెూదా రావటంతో తమ విద్యార్థులలోని ఆలోచనలకు రూపాన్ని అందించి ఎంట్రప్రెన్యూవర్స్ గా తీర్చిదిద్దేందుకు ఈ ప్రాజెక్ట్ ఎక్స్పో దోహదపడుతుందని వారు అభిప్రా యపడ్డారు. ఈ ఎక్స్పోలో సి.ఎస్.ఈ నుండి 25. ఈ.సి.ఈ నుండి 35 మరియు ఇతర విభాగాలు కలుపుకొని మొత్తం 80 ప్రాజెక్ట్స్ ప్రదర్శి ంచినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన మహాశివరాత్రి జాతర

## -పూజా కార్యక్రమంలో పాల్గొన్న మారగాని శ్రీనివాసరావు



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డి పల్లి గ్రామంలో కొలువైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం మహా శివరాత్రి జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. గురువా రం వరకు జాతర ఉత్సవాలు కొనసాగుతాయని ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ తెలిపారు. జాతర ఉత్సవా లను ఆలయ పునర్ని ర్మాణ ధర్మకర్త, హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు ప్రారం భించారు ఈ సందర్భంగా ఆయన తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రాలతో సత్కరించారు. అనంతరం ఆయన హనుమాన్ దీక్షాపరులు శ్రీశ్రీ హనుమద నంద గురుస్వామికి పూజలు చేసి జాతర విజయవంతం అవ్వాలని ఆశీర్వాదం తీసుకునా న్నరు. అనంతరం జాతర ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ మేనేజర్ ఆలయ అర్చకుల, సిబ్బందికి పట్టు వస్త్రాలను అందజేశారు ఈ సందర భంగా ఆలయ మేనేజర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో బుధవారం రాత్రి 10 గంటలకు శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని తెలిపారు..



బందోబస్తు ను పరిశీలించిన కొత్తగూడెం ఎస్డిపిఓ:- మూడు రోజులపా టు జరిగే శ్రీ భ్రమ రాంబ సమేత మల్లిఖార్జున స్వామి జాతర ఉత్స వాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పకడ్బందీ బందోబస్తు నిర్వహి ంచాలని కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అబ్దుల్ రహమాన్ సిబ్బందిని ఆదేశించారు. ఆలయాన్ని సందర్శించి బందోబస్తు వివరాలను పరిశీలించి సిబ్బందితో బందోబస్తు పై అవగాహన కార్యక్ర మం నిర్వహించి, కార్యాచరణ పై పలు సలహాలు సూచనలు చేశారు. ఆయన వెంట జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కొత్తగూడెం త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్, సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ శాఖ అధికారులు, సిబ్బం ఉన్నారు.

# వాలీబాల్ టోర్నమేంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) -**
మండల పరిధిలోని దిబ్బగూడెం గ్రామంలో గ్రామస్తులు నిర్వహి ంచిన గ్రామ స్థాయి గవర్నమెంట్ ను అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులను పరిచయ కార్యక్రమం నిర్వహించి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ఆటలలో గెలిచిన ఓడిన ఒకేలా క్రీడాకారులు స్పందించాలన్నారు. వేసవికాలం నేపథ్యంలో ఎం డలు పెరుగుతున్న దృష్ట్యా క్రీడాకారులు పలు జాగ్రత్తలు వహించి క్రీడలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల లైన్స్ క్లబ్ చైర్మన్, పామాయిల్ రైతు సంఘం నాయకులు అంకత ఉమా మహేశ్వరరావు, బి ఆర్ ఎస్ నాయకులు ధారా యుగంధర్, మాజీ సర్పంచ్ కునుసోతు చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ల రికవరీ

## - బాధితులకు 170 మొబైల్ ఫోన్లను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు







**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-**
జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధి తులకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలి పారు. జిల్లా వ్యాప్త ంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు. గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 170 మంది బాధితులకు మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను బాధితులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా తమ మొబైల్ దొంగిలించినా, పోగొట్టుకున్నా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు. పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేస్తే ఆ ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని అన్నారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే ఆ మొబైల్ ను ట్రేస్ చేయగలమన్నారు. ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. అనంతరం వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజురెడ్డి, ఐటి సెల్ సభ్యులు విజయ్, నవీన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-**
లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని రేగళ్లలో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అదునాతన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి



మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అభివృద్ధి పథంలో వెళ్లా లని ఆర్థికంగా బలోపేతం చేస్తూ



మహిళా సాధికరిత దిశగా అడుగులు వేయాలన్నారు. అందుకు అన్ని రకాలుగా కొల్లి ఫౌండేషన్ సహకరిస్తు ందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ రూప్లా నాయక్, ఖమ్మం జిల్లా ఇన్చార్జి మూడు సురేష్, బొబ్బల రమేష్, భూక్య కిషన్, కొల్లి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి మానవ అక్రమ రవాణాను నిర్మూలిద్దాం

**- పౌరులు బాధ్యతగా సమాచారం ఇవ్వండి**

**- గోడ పత్రిక ఆవిష్కరణలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) నరేష్ కుమార్ పిలుపు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
వెట్టి చాకిరి మానవ అక్రమ రవాణా అనేవి నిర్మూలించడానికి పౌరులంతా బాధ్యతలు సహకరించాలని అటువంటి సమాచారాన్ని వెంటనే దయల్ 100 లేదా 112 లేదా 1098 కి సమాచారం ఇవ్వాలని అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ పిలుపునిచ్చారు. వెట్టి చాకిరి మానవ అక్రమ రవాణా పై యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను స్థానిక కమిషనరేట్ నందు ఆయన తన చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ అక్రమ రవాణా అనేది వ్యక్తి ప్రాథమిక స్వేచ్ఛను తీవ్రంగా ఉల్లంఘించడమేనని అది క్షమించరాని నేరం అని అన్నారు .మానవ అక్రమ రవాణాకు పిల్లలు మహిళలు కుటుంబాలు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు .మోసం చేయడం, బెదిరించడం ,అధికార దుర్వినియోగానికి పాల్పడడం ,బలవంతం చేయడం, అపహరించడం ,బాల కార్మికులుగా ,బిచ్చగాళ్ళుగా, భౌతిక ,లైంగిక దాడులు చేయడం ,అవయవాలను తొలగించడం వెట్టి చాకిరి చేయించుకోవడం, దీనిలో భాగమని అపరిచిత వ్యక్తుల పట్ల లేదా పరిచయం ఉన్న వ్యక్తుల పట్ల కూడా తగు జాగ్రత్తగా వ్యవహరించాలని ,అనుమానం వస్తే వెంటనే దయల్ 100 లేదా అత్యవసర ప్రతిస్పందన 112 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. మానవ అక్రమ రవాణాను నిరోధించడానికి జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) ను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు పాఠశాలల్లో గ్రామాలలో సమూహాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు మాట్లాడుతూతమ సంస్థ ద్వారా బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ, బాలల, మానవ అక్రమ రవాణా తదితర అంశాల పట్ల పోలీస్ ,ఏ హెచ్ టి యు ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ తదితర సంబంధిత శాఖల సహాయ సహకారాలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు ,శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ తమ వంతు బాధ్యతగా వెట్టి చాకిరీని మానవ అక్రమ రవాణాను నిరోధించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు, పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలాజీ , ఎయిడ్ సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ , రాజేష్ టీమ్ మెంబర్ కుటుంబరావు ఏ హెచ్ టి యు కానిస్టేబుల్స్ నరసింహారావు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓంనమః శివాయ నేడే మహాశివరాత్రి పర్వదినం

**వైరాసూర్యమేజర్ న్యూస్:**
మహాశివరాత్రి అనేది శివుడిని గౌరవించే హిందూ పండగ దీనిని శివుని రాత్రి అని కూడా పిలుస్తారు భక్తులు పగలు మరియు రాత్రి ఉపవాసం ఉండి శివుడిని ఆచారబద్ధంగా పూజిస్తారు. మహాశివరాత్రిఎ ్పూజతెల్లఎ ్ారుజాముున ప్రారంభమవుతుంది భక్తులు సూర్యో దయానికి ముందు స్నానం చేసి కొత్త దుస్తులు ధరించి శివాలయానికి వెళ్తారు ఈరోజు మహిళలకు అసాధారణ ప్రాముఖ్యత కలిగి ఉంది వారు సాంప్రదాయ మహాశివ రాత్రి పూజలలో నీరు పాలు బిల్వ ఆకులు మరియు బెరడు లేదా జుజుబే పండు వంటి పండ్లతో పాటు ధూపం కర్రలు ఉపయోగిస్తారు వారు శివలింగం చుట్టూ మూడు లేదా ఏడు ప్రదక్షిణ చేస్తారు తర్వాత ధూపం కర్రలతో పూజ చేస్తూ పాలు పోయడం మరియు ఆకులు పండ్లు మరియు పువ్వులు అర్పించడం జరుగుతుంది. మహాశివరాత్రి పూజల్లో ముఖ్యమైన అంశాలు ఉన్నాయి శివలింగానికి నీరు మరియు పాలతో స్నానం చేయడం బిల్వ ఆకులను సమర్పించడం సూచిస్తుంది స్థానం తర్వాత సింధూరం పోయటం ధర్మానికి ప్రతీక పూజా సమయంలో పండ్లు సమర్పించడం వల్ల కోరికలు నెరవేరతాయని మరియు దీర్ఘాయువు వస్తుందని భక్తులు నమ్మకం ధూపం కర్రలు కాల్చడం సంపదకు చిహ్నం అని తమలపాకులు ప్రాపించక కోరికల నుండి ఉద్భవించిన సంతృప్తిని సూచిస్తాయి దీపాలు వెలిగించడం జ్ఞాన సాధనకు ప్రతీక ఈ పండుగ యొక్క ప్రధాన అం శాలు ఒకటి శివాలయాల్లో రాత్రంతా జాగరణ చేయడం దీని ఫలితంగా భక్తులు జాగరణ లు లు నిర్వహిస్తారు ఫలితంగా మహాశివరాత్రి రాత్రి దేవాలయాలు ఓం నమశ్శివాయ అనే మంత్రాలు తో ప్రతిధ్వనిస్తాయి పురు షులు మరియు మహిళలు శివునిని గౌరవం భక్తి పాటలు పాడుతా రుమాఘ మాసం అనేక పుణ్య కార్యాలకి విశేష ఫలప్రదమైన పండుగలకి ప్రసిద్ది చెందిందని పురాణాల వల్ల తెలుస్తోంది ఈ మాఘమాసం మహత్యం మొదటి శివుడు పార్వతికి ఆ తర్వాత నారదని ద్వారా సూతునికి సూదిని ద్వారా మునిగణానికి తెలిసింది మాఘమాసం విష్ణు ప్రీతికరమైన పరమశివునికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రిఈ మాసంలోనే వస్తుంది శివాయ విష్ణు రూపాయ శివరూపాయ విష్ణవే అన్నారు అంటే ఇద్దరు అనుకునే శివకేశవులు ఒకటే అని అర్థం ప్రతి మాస్తులను మాస శివరాత్రి వస్తాయి కానీ విష్ణు ప్రీతికరమైన మాఘ మాసంలో వచ్చే మహాశివరాత్రి మహత్యం ఎంతో గొప్పది మహాశివరాత్రి రోజున భక్తులు శంకరునికి మీద భక్తితో తమ భక్తి విశ్వాసాల ప్రకటించి ఉపవాసం జపం జాగరణలతో కాలం గడిపి తమ కు సుఖ సౌఖ్యము ప్రసాదించాలని





కోరుకుంటారు శివుడు అభిషేక ప్రియుడు నమ్మక చమకాలతో శివుడిని అభిషేకిస్తే సంతోషించి కోరిన కోరికలు నెరవేస్తాడని ప్రతీతి మహాశివరాత్రి వ్రతం వెనక పురాణం ఉంది మహాశివరాత్రి ఇతిహాసాలతో నిండి ఉంది వాటిలో అత్యంత ప్రసిద్ధమైనది పార్వతి దేవి శివుణ్ణి తన భర్తగా పొందడానికి చేసిన కఠినమైన తపస్సు కథ పౌరాణిక కథనాల ప్రకారం ఆమె అంకిత భావం కారణంగా ఫాల్గున మాసంలో చీకటి పక్షం యొక్క 14వ రోజున శివుడు మరియు పార్వతి దేవి వివాహం చేసుకున్నారు మహాశివరాత్రికి ఆపాదించబడిన అపారమైన ప్రాముఖ్యత మరియు శుభానికి ఇదే కారణం గరుడ పురాణం ఈరోజే ప్రాముఖ్యత నొక్కి చెప్పే భిన్నమైన కథనాన్ని అందిస్తుంది ఈ పురాణం ప్రకారం ఒక వేటగాడు తన నమ్మకమైన కుక్కతో వేట యాత్ర కోసం అడవిలోకి వెళ్ళాడు కానీ కాళీ చేతులతో తిరిగివచ్చాడు అలిసిపోయి ఆకలితో ఉన్న అతను ఒక చెరువు దగ్గర విశ్రాంతి తీసుకున్నాడు అక్కడ బిల్వ చెట్టు కింద ఒక శివలింగాన్ని గమనించాడు విశ్రాంతి కోసం అతను చెట్టు నుండి కొన్ని ఆకులు తెంపాడు మరియు అనుకోకుండా వాటిలో కొన్ని శివలింగంపై పడ్డాయి తన పాదాలను శుభ్రపరచడానికి అతను చెరువు నుండి నీటిని చల్లుకున్నాడు అనుకోకుండా కొన్ని శివలింగాలపై చల్లాడు ఈ పనులు చేస్తుండగా అతని బాణాలలో ఒకటి అతను పట్టు నుండి జారిపోయి శివలింగం ముందు నమస్కరించవలసి వచ్చింది అనుకోకుండా శివరాత్రి రోజున అతను శివ పూజ ప్రక్రియ పూర్తి చేశాడు అతని మరణం తర్వాత యముడు దూతలు అతని ఆత్మను తీసుకెళ్లడానికి వచ్చినప్పుడు శివుని పరిహారం నుండి దేవతలు అతని రక్షించడానికి వచ్చారు

## టిఆర్ఎస్ నాయకుల ఆరోపణలు అర్ధరహితం!

**- కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



బి ఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై అబండాలు వేయటం సిగ్గుచేటు అని తెలిపారు, 10 సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో రైతులకు రుణమాఫీ చేయకపోవడం వలన అసలుకు, రెండింతలు వడ్డీ అయిందని వరి పంట వెయ్యద్దని వేస్తే ఉరి అన్నాడు కెసిఆర్, పండిన వరి పంట కొనుగోలు చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరి మీద ఒకరు, రోడ్ల పైన ధర్నాలు చేశారు మిర్చి మద్దతు ధర అడిగినందుకు రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం మీదేనని ఈ సందర్భంగా తెలిపారు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్థికపరంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా గాని మాట ప్రకారం, రెండు లక్షల రుణమాఫీ చేసిందని, రికార్డ్ స్థాయిలో వరి పంట పండిందని, అత్యధిక మద్దతు ధరతో కొనుగోలు చేయటమే కాక ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ ప్రతి రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని చెప్పారు అలాగే ప్రతి మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు వల్ల పేద మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు నెలకు వేలాది రూపాయలు కరెంట్ బిల్లు కట్టే బాధ తప్పిందని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక నెల విద్యుత్ బిల్లు కట్టకపోతే పెనాల్టీతోని పేదవాడి దగ్గర వసూల్ చేసేవారిని తెలిపారు, 500 కి గ్యాస్ సిలిండర్ ఇవ్వటం వలన పేదవారికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 ఇవ్వటం, గవర్నమెంట్ స్కూల్ లలో గత ప్రభుత్వంలో విద్యుత్ బిల్లులు కట్టలేదని స్కూలుకు కరెంట్ సరఫరా నిలిపివేశారు, రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో ఫ్రీ కరెంటు ఇస్తున్నారని తెలిపారు, ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ప్రభుత్వంపై బురద చల్లటం వారి అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు ఇకనైనా విమర్శలు మాని, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను స్వాగతించాలని పేర్కొన్నారు.

## అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటరు గెలిచినట్లు

**- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి**



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** ఈ నెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్–ఖమ్మం–నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్య ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు. నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటర్ ఓడిపోతారని అన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ టి పి టి ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, ఏవి నాగేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షమీ, టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్తయ్య,
ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఉద్దండు షరీఫ్, జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు, తాళ్లూరు ఆంజనేయులు, ఆర్ లక్ష్మణరావు, మీరాఖాన్, తలుపుల సాంబయ్య, ఎం ఆశీర్వాదం, టీఎస్ యుటిఎఫ్ నాయకులు కొలగాని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎండుతున్న సాగర్ ఆయకట్టు పంటలను కాపాడాలి

**–గోదావరి జలాలను యుద్ధ ప్రాతిపదికపై సాగర్ ఆయకట్టుకు తరలించాలి,– నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, ఫిబ్రవరి 25, 2025 (మంగళవారం):** నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో సుమారు రెండు లక్షల ఎకరాలలో మొక్కజొన్న, వరి, మిరప, పెసర తదితర పంటలు ఎండుతున్నాయని, పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మొక్కజొన్న పంట ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారని, గింజ దశకు చేరిందని, సకాలంలో నీళ్ళు అందకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎడమ కాలువ పరిధిలో వైరా నుండి దిగువకు గోదావరి జలాలను యుద్ధ ప్రాతిపదికపై సాగర్ కాల్వకు అనుసంధానించి పంటలను కాపాడాలన్నారు. గత సంవత్సరం ఆగస్టులోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించినా, ఇంత వరకు సీతారామ ప్రాజెక్టును అనుసంధానం చేయలేకపోవటం ప్రభుత్వ యంత్రాంగం యొక్క అసమర్ధతకు నిదర్శనం అన్నారు. మంత్రులు, అధికారులు స్పందించి సాగునీరు అందించకుంటే రైతాంగం రోడ్ల మీదకు వస్తారని హెచ్చరించారు.

## స్నానాల లక్ష్మీపురం జాతరకు పోలీస్ భారీ బందోబస్తు- నునావత్ సాగర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** వైరా మండలలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో పురాతమైన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద శివరాత్రి పర్వదిన సందర్భంగా జరిగే జాతరలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వైరా నునావత్ సీఐ సాగర్ సాగర్ తెలిపారు అంతేకాకుండా జాతరకు ప్రజలు తీసుకొచ్చే వాహనాలు వల్ల ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని స్పష్టం చేశారు జాతరలో ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాలతో వైరా ఏసిపి రెహమాన్ పర్యవేక్షణలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు లక్ష్మీపురం జాతరకు సంబంధించిన పార్కింగ్ వివరాలను వెల్లడించారు .వైరాపట్టణంనుంచివచ్చేవాహనాలు సాయిబాబాఆలయం పక్కనుంచిక ుడివైపుగాగండగలపాడు గ్రామం మీదగా స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో వాహనాలు పార్కింగ్ చేయాలని ముసలిమడుగు గ్రామం వైపు నుంచి వచ్చే వాహనాలు స్నానాల లక్ష్మీపురం ముసలిమడుగు X రోడ్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ లో వాహనాలు పార్కింగ్ చేయాలని మలి వైపు నుంచి వచ్చే వాహనాలు కేజీ సిరిపురం మీదుగా లక్ష్మీపురం వచ్చి వాహనాలు కేటాయించిన స్థలంలో పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు.భక్తుల సౌకర్యం దృశ్య జాతరకు వచ్చే వాహనాలు వైరా మరియు తల్లాడ నుంచి దారి One ఉంటుందని అన్ని వాహనాలు సాయి బాబా ఆలయం వైపు నుంచి జాతర వైపుకు వెళ్లాలని ( ENTRY ROUTE) .పార్కింగ్ స్థలాల నుంచి బయటకు వెళ్లుటకు స్నానాల లక్ష్మి పురం నుంచి కొత్తగా వేయబడిన రోడ్ మార్గమును ఉపయోగించుకోవాలని అన్నారు( EXIROUT V ehicle passes ఉన్నవారు డ్యూటీ లో ఉన్న పోలీసు వారికి passes చూపించి వారికి కేటాయించిన parking స్థలంలో parking చేసుకోవాలి అన్నారు.ఎక్కడైనా traffic అంతరాయం లేదా ఏదైనా అత్యవసర పరిస్థితి కలిగినట్లైతే వెంటనే క్రింది ఈ క్రింది చరవాణి కి సమాచారం అందించాలని తెలిపారు

Police control room8712659149, SHO wyra : 8712659148, CI wyra 8712659147.

## మార్చి 8 నుంచి పండితాపురంలో శ్రీరామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ జాతర



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మార్చి నెల ఎనిమిదో తారీకు నుంచి 11 వ తారీకు వరకు కొమ్మి నేపల్లి– పండితాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది మహాశివరాత్రి తర్వాత తొమ్మిదవ రోజున ఆనవాయితీ ప్రకారం జాతర కార్యక్రమం ప్రారంభమగునని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. ఈరోజు శివాలయం ప్రాంగణంలో జాతరకు సంబంధించి కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పురాతన కాలం నుండి వందల సంవత్సరాల క్రితం నుండి కొమ్మినేపల్లి– పండితాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ప్రతి ఏడాది పాల్గొన మాసం శుద్ధ ఏకాదశి నాడు అర్ధరాత్రి 12 గంటలకు జరుగుతుందని, ఈ సందర్భంగా నాలుగు రోజుల పాటు జరిగే జాతర కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి కూడ దాదాపు 50 వేల మందికి పైగా ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్లు సూర్యాపేట జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు. గతంలో ఇక్కడ ఎడ్ల పందాలు, కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందని, మా చిన్నతనంలో దూర ప్రాంతాల నుండి ఎడ్ల బండ్లు కట్టుకొని వచ్చేవారని గుర్తు చేశారు. మార్చి 8 వ తారీకు స్వామివారి గుడికి తోరణాలంకరణ, 9వ తారీకు కళ్యాణం, పదవ తారీకు ఊరేగింపు కార్యక్రమం, 11 వ తారీకు పూర్ణా హుతి కార్యక్రమం , సందర్భానుసారంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మల్లి బాబు యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహా నాయక్ మేకల మల్లికార్జున రావు, పూజారి రామలింగేశ్వర శర్మ, మేకపోతుల మహేష్, భూక్యా నాగేంద్రబాబు పాడిబండ్ల ప్రసాదు జలగం శ్రీను శీలం పుల్లయ్య బండి లక్ష్మీ నర్సు,బండి ఉపేందర్,గుగులోత్ రవి బొమ్మ గాని పిచ్చయ్య, తురక బిక్షం బండి ఎల్లయ్య, దేరంగుల తిరపయ్య, చల్ల మల్లయ్య శివరాత్రి చిన్నబాబు, దొడ్ల వెంకన్న, దరావత్ నాగరాజు, దాసరి గురేష్ అనంతల శ్రీను, చల్ల గోపి చిర్రా అచ్చయ్య కుంచపు కృష్ణ, బొమ్మ గాని శ్రీను చల్ల వీరన్న సూతగాని వీరన్న, వేముల వీరబాబు బత్తుల వీరబాబు బుర్ర రాజాలు, సురభి మంగయ్య, బోనెపల్లి బాబు, తొండల ముత్తయ్య, పల్లె ఉపేందర్ ఉన్నాం ప్రభాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పులి సర్వోత్తమ రెడ్డిని గెలిపించాలి

**–సిపిఎస్ విధానం రద్దు కోసం కృషి**

**–విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ జిల్లా ఎన్నికల ఇన్చార్జి బేతి సుభాష్ రెడ్డి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి గెలిపించాలని ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఇంచార్జ్ భేతి సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు.మంగళ వారం భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో బి.జే.పి ఉప్పల్ మాజీ శాసన సభ సభ్యులు ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి భేతి సుభాష్ రెడ్డి,బి.జే.పి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 27న జరిగే వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. గత ఎన్నికల్లో మీ సమస్యలు తీరుస్తామని బూటకు హామీలు ఇచ్చిన ఎందరో అభ్యర్థులను మండలికి పంపించారు కానీ మీ సమస్యలు పక్కనపెట్టి వారి పబ్బం గడుపుకున్నారన్నారు. జీవో నంబర్ 317 వల్ల చెల్లా చెదురైన స్థానిక ఉద్యోగులను తిరిగి తమ సొంత జిల్లాలకు పంపిస్తామని సబ్ కమిటీ వేసిన ప్రభుత్వం మీకు ఏమి చేసిందో ఒకసారి మీరు ఆలోచన చేసుకోవాలని, గత సంవత్సరం నుండి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు వారికి రావలసిన బెనిఫిట్స్ ఇంతవరకు ఈ ప్రభుత్వం విడుదల చేయలేదనీ, అనేక ఉపాధ్యాయుల సమస్యలు సంవత్సరాలకు కొద్ది పెండింగ్ లో పెడుతున్నారు కాబట్టి ఈసారైనా మంచి అభ్యర్థిని మన తరపున పోరాడే వ్యక్తిని మండలిలో కూర్చోబెట్టాలని విజ్ఞప్తి చేశారు. స్థానికత ఆధారంగా జీవో నంబర్ 317 వల్ల నష్టపోయిన ప్రతి అభ్యర్థిని తమ సొంత జిల్లాలకు తీసుకొస్తామని బాధితులకు మేము మాట ఇస్తున్నామని,.అలా దమ్మున్నది కూడా ఒక్క బిజెపికే వుందన్నారు. ప్రభావం చూపులేని వ్యక్తులను మండలికి పంపడం వలన వారు ఉపాధ్యాయుల ప్రయోజనాలను ప్రభుత్వానికి తాకట్టు పెట్టి వారి అడుగులకు మడుగులు వత్తుత్తున్నారన్నారు. ఎమ్మెల్సీ గా గెలిచి ప్రభుత్వం లో ఉండి ఒకటి, రెండు పనులను చేసి అవి మేమే చేసినం అని గొప్పలు చెప్పుకొనే వ్యక్తులను నమ్మి ఓటు వేస్తే వారు చివరికి మీ సమస్యలు పరిష్కరించక పోగా.... వారి సమస్యలను మాత్రమే పరిష్కరించు కుంటున్నారన్నారు. జీవో నంబర్ 317 వచ్చినప్పుడు నిత్యం అగ్రరాజ్యం... పెట్టుబడిదారి విధానం అని విమర్శించే ప్రస్తుత ఎమ్మెల్సీ అదే అమెరికాలో సేద తీరుతూ అది ప్రభుత్వ నిర్ణయం మనమేమి చేయగలమని వల్ల మాలిన మాటలు మాట్లాడుతున్నారన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే అది మీ చేతుల్లోనే ఉందనీ ఎంతో మంది యువతీ, యువకులను భావి భారత పౌరులుగా తీర్చిదిన మీరు మీ సమస్యల పరిష్కారం కోసం మీ తరపున పోరాడే వ్యక్తి ఎలా ఉండాలో ఎంచు కోవాల్సిన భాధ్యత కూడా మీదే కదా. సమర్థులు కాని వారు మీ తరఫున ఎమ్మెల్సీ అయితే సమస్యలు అలాగే ఉంటాయి, మనం గతం నుండి అనేక మందిని చూస్తూనే ఉన్నామని, మీ అందరికీ సుపరిచితుడు సమస్యల మీద పోరాడే వ్యక్తి, సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న వ్యక్తి వరంగల్ జిల్లాకు చెందిన సరోత్తమ్ రెడ్డి అని ఉపాధ్యాయ వృత్తిలో 36 సంవత్సరాలు అనుభవం ఉందనీ. అలాగే వారు ఎస్.జీ.టి ,ఎస్.ఎడ్ ఏ,పి.జీ.హెచ్.ఎం గా పనిచేసి అందరి ఆదరాభిమానాలు సొంతం చేసుకున్నారన్నారు. 20 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ సంఘాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో సేవలందించారన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కోర్టు కేసులను ఎదుర్కొన్నారన్నారు.సి.పి.ఎస్ రద్దు, జీవో నెంబర్ జీ. ఓ 317, పి.ఆర్.సి సహా ప్రభుత్వ ఉపాధ్యాయుల అనేక సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడారు అని అన్నారు.3 డి. ఏ లు పెండింగ్ లో ఉంచిన గత ప్రభుత్వాన్ని ఇంటికి పంపితే, మరి 5 డి. ఏ లను పెండింగ్ లో ఉంచిన ప్రభుత్వాన్ని ఎక్కడికి పంపించాలో మీరే నిర్ణయించుకోవాలన్నారు.. సిపిఎస్ ఉద్యోగుల వద్ద కట్ చేసిన 10 శాతం డబ్బులతో పాటు మ్యాచింగ్ గ్రాంట్ 10 శాతం నీ ఈ ప్రభుత్వం ఇంతవరకు మీ ప్రాన్ అకౌంట్ లో వేసిందా..... ఆలోచించుకోవాలని. మీకు ఎవరికైనా ప్రాన్ అకౌంట్లో జమ అయినట్లు మెసేజ్ వచ్చిందా? ఈ డబ్బులను ప్రక్క దారి పట్టిస్తే మాట్లాడని ప్రస్తుత ఎమ్మెల్సీ, ప్రధాన సంఘాలు అని చెప్పుకుంటూ నిత్యం జనరల్ ఫండ్ రాయించు కుని తమ పబ్బం గడుపుకునే సంఘాల నాయకులు ఏమి చేస్తున్నారో కూడా ఆలోచించుకోవాలన్నారు.అలాంటి వారిని గెలిపిస్తే ఏం జరుగుతుందో పునరాలోచన చేయాలని. బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి ని గెలిపిస్తే కేజీబీవీ ఉద్యోగుల శ్రమ దోపిడీనీ తొలగించి, వారికి గౌరవంతో కూడిన ఒత్తిడి లేకుండా ఉద్యోగం చేసుకునేలా కూడా చేస్తామన్నారు. ఉపాధ్యాయ అది మాతోనే సాధ్యం అని అన్నారు., ఉపాధ్యాయ మిత్రులు మేధావులు విజ్ఞానంతో ఆలోచించి మీ తరపున మండలిలో ఒక గొంతుక వుండాలి అంటే అది ఒక్క బీజేపీ తోనే సాధ్యం అని ఓటు వేసేటప్పుడు గుర్తుంచుకోవాలన్నారు.. అందరూ కూడా పులి సరోత్తం రెడ్డి కి మీ మొదటి ప్రాధాన్యత రెండవ ప్రాధాన్యత ఓటు కూడా వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.వి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, శైలేష్ రెడ్డి, 1టౌన్ అధ్యక్షులు గడిల నరేష్, 2టౌన్ అధ్యక్షులు వెంకట నారాయణ యాదవ్, అర్బన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, రుద్రగానీ మాధవ్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# అంతరాయం లేని విద్యుత్ సరఫరా లక్ష్యం

**-జిల్లాలో 35 ఇంటర్ లింక్ లైన్ లు ఏర్పాటు కు శ్రీకారం**

**-టీఎస్ఎన్పీడీసీఎల్ ఎస్.ఈ.సురేందర్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో అంతరాయం లేని విద్యుత్ ను సరఫరా చేయటమే సంస్థ లక్ష్యమని టీఎస్ఎన్పీడీసీఎల్ ఎస్.ఈ.సురేందర్ పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం లోని చెన్నారం విద్యుత్ సబ్ స్టేషన్ లో మంగళవారం ఇంటర్ లింక్ సౌకర్యం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో మొత్తం 35 సబ్ స్టేషన్ లలో ఇంటర్ లింక్ లైన్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇప్పటికే ఆరు కేంద్రాలలో ఇంటర్ లింక్ సౌకర్యం ను ప్రారంభించినట్లు తెలిపారు. మిగతా చోట్ల పనులు ప్రాసెస్ లో ఉన్నట్లు పేర్కొన్నారు .పంటలు ఉన్నందున్న ప్రస్తుతం పనులు కొంత జాప్యం జరుగుతుందని అన్నారు. క్రాఫ్ పూర్తి కాగానే అన్నిచోట్ల ఇంటర్ లింకు లైన్ ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విద్యుత్




అంతరాయం వస్తుందని మాట రాకుండా మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యమని అన్నారు. వేసవిలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డిఈఈ.చింతమళ్ల నాగేశ్వరరావు, ఏడిఈ కోకియా నాయక్,ఏఈ నారాయణరావు,సిబ్బంది గోవిందరావు,సాయి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

ఈనెల 27. 02.2025 గురువారం నాడు జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ల సందర్భంగా బిజెపి బలపర్చిన అభ్యర్థి శ్రీ పులి పురుషోత్తం రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మంగళవారం వైరా నందు మాజీ జిల్లా అధ్యక్షులు వైరా అసెంబ్లీ ఎమ్మెల్సీ ఇన్చార్జి శ్రీ సన్నె ఉదయ ప్రతాప్ పత్రిక సమావేశం ఏర్పాటు చేయనైనది ఈ సమావేశంలో శ్రీ సన్నే ఉదయ్ ప్రతాప్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీ సర్వోత్తమ్ రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తి అని సమస్యలపై పోరాటం చేయగల సత్తా ఉన్న నాయకుడని సమస్యలపై పోరాడే సత్తా బిజెపికి మాత్రమే ఉందని కావున దయచేసి దైవ సమానులైన ఉపాధ్యాయులు మీ అమూల్యమైన ఓటును ఒకటో నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటుగా 1 అనే నెంబర్ వేసి శ్రీ సర్వోత్తమ్ రెడ్డి గెలుపుకు తోడ్పడగలరని మనసారా ప్రార్థిస్తూ ఈ మంచి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని మనసారా కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు అనంతరం వైరా నందు గల స్కూల్ ను సందర్శించి వారి అమూల్యమైన ఓటును అభ్యర్థించడం జరిగినది. ఈ కార్యక్రమంలో






వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, వైరా పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, మరియు కోసూరి గోపాలకృష్ణ, ఏపూరి శ్రీనివాస్, ఓర్సు శ్రీనివాస్, పల్లె పోగు వెంకటేష్, దోసపాటి కళ్యాణ్, గుప్తా నాగేంద్రబాబు చింతనిప్పు రామారావు , చెరుకూరి కృష్ణారావు వల్లెపు అనిల్ కృష్ణ కాంత్, రంగు రమేష్, కూరగాయల దిలీప్, తదితరులు పాల్గొన్నారు

## గర్భిణిలకి సాధారణ ప్రసవాలే మేలు : కూసుమంచి వైద్యాధికారి ధనారపు కిషోర్

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



ప్రతి గర్భిణీ సిజేరియన్ ద్వారా కాకుండా తనకు తానే సాధారణ ప్రసవానికి సంసిద్ధం కావాలని తద్వారా తల్లి,బిడ్డకి మేలు కలుగుతుందని వైద్యాధికారి ధనారపు కిషోర్ అన్నారు.కూసుమంచి మండలంలోని కొక్యాతండా గ్రామానికి చెందిన ఎర్రనాగుల మల్లీశ్వరి అనే గర్భిణీకి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు మంగళవారం తెల్లవారుజామున కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వచ్చారు.విధుల్లో ఉన్న వైద్యాధికారి కిషోర్ గర్భిణి మహిళకి చికిత్సను అందించి సాధారణ కాన్పు ద్వారా ఆమెకు పురుడు పోయాగా పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.పుట్టిన శిశువు రెండున్న కేజీల బరువు ఉందని,తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని ఆయన తెలిపారు.అనంతరం వైద్యాధికారి కిషోర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సిజేరియన్ కాన్పు తర్వాత రకరకాల సమస్యలు తలెత్తుతాయని,సాధారణ ప్రసవమైతే ఎలాంటి దుష్పరిమాణాలు ఉండవని తెలిపారు .గర్భిణీలు ప్రభుత్వ ఆస్పత్రిలోనే సాధారణ ప్రసవం చేయించుకోవాలని,సాధారణ ప్రసవం తర్వాత అన్ని పనులు చేసుకోవచ్చని చెప్పారు.అనంతరం తల్లి,బిడ్డను క్షేమంగా ఇంటికి పంపించారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి, ఏఎన్ఎం శ్రీదేవి,ఆశ కార్యకర్త సునీత,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ఖాసింసాహెబ్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చికిత్స పొందుతూ మృతి చెందిన రైస్ మిల్లు డ్రైవర్ మదార్వలీ అంత్యక్రియలకు స్థానిక రియల్టర్ అసోసియేషన్ నాయకులు షేక్ ఖాసిం సాహెబ్ ఆర్థిక సహాయం అందించారు.మంగళవారం మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. అంత్యక్రియల కోసం ఖాసింసాహెబ్ రూ.2 వేల ను ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మాజీ కో-ఆప్షన్ సభ్యుడు వాజీద్,సత్తార్, బాబా,రఫీ తదితరులు పాల్గొన్నారు.



## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

**వైరాసూర్యమేజర్ న్యూస్:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5బీవ వార్డు లో నివాసం ఉంటున్న సీనియర్ సిటిజన్ మిట్టపల్లి కుమారస్వామి అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందారు అతని నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు వారి భార్య మిట్టపల్లి వరలక్ష్మి కుమారుడు సుదర్శన్ కుమార్ బంధువులు గజ్జల కృష్ణమూర్తి మైలవరపు సుభాషిని ఖమ్మం నేత్రనిధికి కుమార్ స్వామి నేత్రాలను ఇచ్చేందుకు ముందుకు వచ్చారు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో వారు అంగీకరించారు దీంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్ర నిధి వారు నేత్రాలను సేకరించారు నేత్రదానంకు సహకరించినందుకు కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో వనమా మల్లికార్జునరావు మిట్టపల్లి కిరణ్ కుమార్ గజ్జల కృష్ణమూర్తి రాయపూడి వెంకటేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## డిగ్రీ కాలేజీ అడ్మిషన్ల కోసం ఆధ్యాపకులు ప్రచారం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రానున్న విద్యా సం వత్సరానికి నూతన అడ్మిషన్ల కోసం ఆధ్యా పకులు విస్తుత ప్రచారం నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాలలో మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆధ్యాపకులు ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్. ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ...పది ఎకరాల స్థలంలో రూ.12 కోట్లతో మోడల్ డిగ్రీ కాలేజీ నిర్మించినట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన ఆధ్యాపకులు.ఉచిత వసతి గృహం సదుపాయం ఉందని పేర్కొన్నారు. ఆత్మాధునిక కంప్యూటర్ ల్యాబ్,పోటీ పరీక్షల పై ఉచితంగా శిక్షణ అందించనుననట్లు తెలిపారు.ప్రవేట్ కు దీటుగా సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలపును ఏ శక్తి అడ్డుకోలేదు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



బీజేపీ గెలుపు ను ఏ శక్తి అడ్డుకోలేదని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. ప్రచారం చివర రోజున పలు పాఠశాలలో విస్త్రుతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో మంగళవారం విలేకర్ల సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ గెలుపు ఖాయమైందని అన్నారు. బీజేపీ అభ్యర్థి పి.సర్వోత్తమ్రెడ్డి కి అన్ని ఉపాధ్యాయుల నుంచి స్పందన వచ్చిందని అన్నారు.మొదటి ప్రాధాన్యత ఓటుతోనే విజయం సాధిస్తామని పేర్కొన్నారు.బీజేపీ ద్వారా నే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని వారు నమ్మినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు సయ్యద్ మోహినుద్దీన్.సూరేపల్లి జ్ఞానరత్నం,గెల్లా హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబైన కోటిలింగాల మహా జాతర...

**-శివరాత్రికి ముస్తాబైన శివాలయం, -నేటి నుంచి కోటిలింగాల జాతర..**







**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి25)నేటి నుండి మూడు రోజులు మహా జాతర మండలంలోని అతిపెద్ద కోటిలింగాల జాతర మహాశివరాత్రి పర్వదినాన ప్రారంభం కానున్నది. కోటిలింగాలను మొక్కిన భక్తులకు కొంగుబంగారమై తమ కోరికలను తీర్చే శివయ్య.కోటిలింగాల జాతర మహా శివరాత్రి సందర్భంగా బుధవారం ప్రారంభం కానున్నది. స్వయం భుడిగా పూజలు అందుకుంటున్న శివాలయం మహాశివరాత్రికి ముస్తాబు అవుతుంది . ఇకపోతే జాతర రోజున అనేక మంది భక్తులు తమ పెద్ద లకు తర్పణాలు వదులుతారు.ప్రతి సంవత్సరం కోటిలింగాల్లో జరుగు జాతరకు చుట్టూ పక్కల మండలాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్నానాలు చేసి శివలింగాన్ని సందర్శించుకోవడంతోపాటు భక్తుల శివనామస్మరణ తో ఈ ప్రాంతమంతా మారుమోగుతుంది. కోటిలింగాల వాగు వద్ద కాకతీయుల కాలం నుండి శివుడు స్వయం భువుడిగా కొలువు తీరాడు.ఆలయ ప్రాంగణంలో గజంతో కూడిన శివలింగం,శివలింగాలు నాగేంద్రుడు వంటి ఆకృతలతో ప్రతిష్టించి ఆలయ విశిష్టతను ఇనుమడింప చేశారు. ఆలయ కమిటీ భక్తులు కోసం చలువ పందిళ్లు వేశారు.ప్రతి సంవత్సరం శివరాత్రి రోజున ప్రారంభమైన ఈజాతర నిర్విరామంగా మూడు రోజుల పాటు కొనసాగుతుంది .గత కొన్ని సంవత్సరాంగా పోలంపల్లికి చెందిన గిరిజనులే జాతరకు సంబందించి ఏర్పాట్లను చేస్తున్నారు.ఈజాతరను తిలకించడానికి కారేపల్లి కామేపల్లి ఇల్లందు టేకులపల్లి బయ్యారం,గార్ల మండలాలు నుండి వేలాది మంది భక్తులు తరలివస్తారు.కోటిలింగాలుగా ప్రసిద్ధి చెందిన వైపక్షేశంలో భక్తులు సమీపంలోని బుగ్గవాగు తలస్థానాలు ఆవరించి శివలింగాన్ని సందర్శిచుకోని ప్రత్యేక పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తుంది.ఇటీవలే మహబూబాబాద్ రోడ్డు సమీపంలో కిలోమీటర్ పరిధిలో ఉన్న కోటిలింగాలకు బీటీ ఏర్పాటు చేయడంతో భక్తుల కష్టాలు నెరవేరాయి ఆదే విధంగా కారేపల్లి, కామేపల్లి మండలాల నుంచి వచ్చే ప్రజలు రోడ్డు మార్గం.ఇబ్బందికరంగా ఉండటంతో కిలోమీటర్ కు పైగా కాలినడకన వచ్చి గుడికి చేదుకోవాల్సి ఉంటుంది. ఈమార్గంలో కోటిలింగాల చెక్ డాం కాలినడక మార్గం ఇబ్బందికరంగా మారడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇంత పెద్ద జాతర నిర్వహిస్తున్న పర్యవేక్షణ లోపం ఉండట ంతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు.దేవాదాయ శాఖ స్వాధీనంలోకి ఈ జాతరను తీసుకోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని మండల వాసులు కోడుతున్నారు. అదే విధంగా మహాశి వరాత్రి రోజున గేటుకారేపల్లి సమీపంలో శివాలయంలో ప్రత్యేక పూ జలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం నుండి మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమాలకు ఇక్కడకు చేరుకునే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా. దేవాదాయ శాఖ సిబ్బంది.తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

జాతరకు సంబంధించి కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి ఎస్సై ఎన్ రాజారాం పోలీస్ సిబ్బంది విస్తృతమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.నిర్వహణ కమిటీ నాయకులు వెంకటేశ్వర్లు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

---

# మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్న టి.ఎం.హెచ్.డి అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




అమరవీరుల సంస్మరణ సభ లో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు. అమరవీరుల సంస్మరణ సభ కి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సభాధ్యక్షులుగా మాజీ మంత్రి మోత్కు పల్లి నరసింహులు నిర్వహించిన కార్యక్రమం లో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం మాజీ మంత్రి చంద్రశేఖర్ వరంగల్ మాజీ ఏంపీ పసునూరి దయాకర్ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి మాదిగ సంఘాల నాయకలు మేడి పాపయ్య ఎం విజయకుమార్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా అధికార ప్రతినిధి మేళ్లచెరువు కృష్ణ బాబు మాదిగ టి యం ఆర్ పి యస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ మాదిగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ అమరవీరుల కుటుంబాల తల్లిదండ్రులకు కాళ్లు అడిగి వారికి నూతన వస్త్రాలతో పాటుఐదులక్షల రూపాయల చెక్కును అమరవీరుల కుటుంబాలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్గీకరణ ఉద్యమంలో గత 30 సంవత్సరాలుగా పోరాటాలు చేసిన అమరవీరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఏబిసి లు ఏర్పాటు అని అన్నారు.

---

## నాయకన్ గూడెం రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు మంత్రి పొంగులేటి సూచన

**కూసుమంచి : సూర్య మేజర్ న్యూస్...**

కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నాయకన్ గూడెం గ్రామం నుంచి మిరపతోటకు కూలీలతో వెళ్తున్న ప్యాసింజర్ ఆటోను అదే ప్రాంతంలో అతివేగంగా వస్తున్న ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు అవ్వగా.... మరో పది మందికి స్వల్పగాయాలు అయ్యాయి. క్షతగాత్రులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. విషయం తెలుసుకున్న పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు మంత్రి పొంగులేటి సూచించారు. ఘటన పై విచారణ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు.

## పాలేరు నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు...

**-నియోజకవర్గ యువజన నాయకులు చెన్ను వెంకటరమణ**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.**



తెలుగు ప్రజలకు యువజన కాంగ్రెస్ నాయ కులు చెన్ను వెంకట రమణ మంగళవారం మహాశివరాత్రి శు భాకాంక్షలు తెలిపారు .హిందు వుల పండగల్లో ముఖ్యంగా శివరాత్రి ప్రశస్తమై నదన్నారు. తపస్సు, యోగ,ధ్యానం అభ్యాసంతో క్రమంగా జీవితంలో అత్యధికంగా మంచిని చేరటానికి, ముక్తి పొందడానికి రోజంతా ఉపవాసం, రాత్రంతా జాగరణ చేస్తారని తెలిపారు.నిష్ఠగా శివరాత్రి పర్వదినాన్ని ఆచరిం చడం ద్వారా సులభంగా ఆధ్యాత్మిక శక్తి పెంచుకోడానికి దోహదపడుతుందన్న విశ్వాసం ఆయన వ్యక్తం చేశారు.శివరాత్రి అంటే పవిత్రమైన చీకటి అని అర్థమని,భక్తులు శివ నామాన్ని ,మంత్రాలను మనస్ఫూర్తిగా పఠిస్తూ తమ భక్తిని చాటుకుంటారని వివరించారు. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా ప్రజలు అందరూ అష్టైశ్వర్యాలు, సుఖశాంతుల నిండు నూరేళ్లు తో వర్ధిల్లాలని కోరారు.

## ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ జిల్లా టాపర్స్‌గా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు

**-జిల్లా టాపర్స్ గా నిలిచిన రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులను అభినందించిన డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




స్థానిక రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు చీ.భువనచంద్రణ.జస్మితలు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఫోటి పరీక్షలలో పాల్గొని తమ సత్తా చాటి ఖమ్మం జిల్లా టాపర్స్‌గా విజయకేతనం ఎగరవేసి రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా వారిని స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు కొండా కృష్ణవేణి అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని ఫోటీ పరీక్షలలో టాపర్స్‌గా నిలబెట్టడానికి అద్భుతమైన ప్రణాళిక, నిరంతర అన్వేషణ, నిష్ణాతులైన ఉపాధ్యాయ భోదన బృందంతో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను, నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఇంగ్లీష్ స్కిల్స్, మ్యాథ్స్ సైన్స్ స్కిల్స్‌ను అందిస్తున్నామని తెలియజేస్తూ జిల్లా టాప్స్‌ంగా నిలిచిన చీ.భువనచంద్రణ.జస్మితలు అభినందించి ఆశీర్వదించారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు అన్ని రంగాలలో నైపుణ్యాలు సాధించడానికి మంచి ప్రణాళికలు అమలుపరుస్తున్నామని ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ జిల్లా టాపర్స్‌గా ఎంపికవడం పట్ల ఆనందం వ్యక్తపరుస్తూ ప్రతి విద్యార్థిలోని శక్తిసామర్థ్యాలను వెలికితీస్తూ వారి లక్ష్యాలు సాధించేలాగా తీర్చిదిద్దుతున్నామని తెలియజేస్తూ విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయొద్దు

### కష్టపడి చదివితే ఫలితం దక్కుతుంది

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



పాల్వంచ ,సూర్య(మేజర్ న్యూస్)– గిరిజన విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో వేసే మొదటి అడుగు ప్రారంభం అయ్యేది పదవ తరగతితో పొందిన మార్కుల తోటే ఆధారపడి ఉన్నందున శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడే పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం పాల్వంచ మండలంలోని ఉల్వనూరు గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి పదో తరగతి విద్యార్థినిలతో కలిసి ఇంగ్లీష్ సబ్జెక్టు సంబంధించిన పాఠ్యాంశాలను తరగతి గదిలో కూర్చుని పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినిలతో ప్రత్యేకంగా సమావేశమై పరీక్షలలో పాటించవలసిన మెలకువల గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వ్యవసాయం, కూలి పనులు చేసుకుంటూ మీ మీద ఎంతో నమ్మకముతో మా పిల్లలు బాగా చదువుకొని వృద్ధిలోకి వస్తారని ఆశపడతారని వారి ఆశను నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రద్ధగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులతో పాటు మీ విద్యాభ్యాసాన్ని పై చదువులు చదవడానికి వెసులుబాటు కల్పించుకోవాలని, పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ మార్కులు నీట్, ఎంసెట్ లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా మీరు అనుకున్నది చదవడానికి పదవ తరగతి మార్కులు తప్పనిసరిగా అవసరం పడతాయని, అందుకు క్రమశిక్షణతో చదువుకొని 10/10 ర్యాంకు వచ్చేలా కంకణం కట్టుకోవాలన్నారు.అనంతరం కిన్నెరసాని లోని ఆశ్రమ పాఠశాలలో వేదిక్ మాథ్స్ తరగతిని ఉపాధ్యాయురాలు విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించి పిల్లల చేత బోర్డుపై వ్రాయించి సంతృప్తి వ్యక్తం చేసారు.అనంతరం ఆయన పిల్లలకు సూచనలు ఇస్తూ గణితం సబ్జెక్టు పై భయాన్ని పోగొట్టడానికి వేదిక్ మ్యాథ్స్ ప్రవేశపెట్టడం జరిగిందని, పిల్లలు తప్పనిసరిగా లెక్కలు ఎలా చేస్తున్నది సంబంధిత టీచర్ గమనిస్తూ ఉండాలని, పిల్లల క్లాసులో నేర్చుకున్నదే గాక ఇంటికి పోయి ప్రాక్టికల్ గా చేయాలన్నారు. ఉదయం సాయంత్రం సూపర్వైజర్ స్టడీ అవర్స్ లో వేద గణితం సంబంధించిన ప్రాక్టీస్ పిల్లల చేత సంబంధిత హెచ్ఎంలు చేయించాలన్నారు. అలాగే ఉలవనూరు, కిన్నెరసాని లో సైన్స్ ల్యాబ్ పరిశీలించి ఎక్స్పైరీ డేట్ అయిపోయిన రసాయనాలు ఏమైనా ఉంటే తీసివేయాలని, సైన్స్ ల్యాబ్ కు సంబంధించిన మెటీరియల్ కావాలంటే తన దృష్టికి తీసుకుని రావాలని పిల్లలకు మాత్రం తప్పనిసరిగా ప్రాక్టికల్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, ఉలవనూరు హెచ్ఎం విజయలక్ష్మి, కిన్నెరసాని హెచ్ఎం రామారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వోత్తమ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

### ప్రచారంలో బిజెపి జాతీయ నేత మధుసూదన్ రెడ్డి



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – ఈ నెల 27న జరగనున్న నల్గొండ,ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని బిజెపి జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. మంగళవారం జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను కలిసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి సరోత్తమ రెడ్డి కృషి చేస్తారని,ఉపాధ్యాయులను గత పాలక ప్రభుత్వాలు మోసం చేసాయన్నారు.నరేంద్రమోడీ పాలనలో యువతకు మెరుగైన విద్యా విధానం, విద్యావ్యవస్థలో సాంకేతిక పరమైన మార్పులు,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన 317 జీవో తో ఉపాధ్యాయులు ఆందోళన చెందారని తెలిపారు. ఉపాధ్యాయులకు పెండింగ్ డిఏ లు,ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేసే సరోత్తమ రెడ్డిని గెలిపించాలని మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మాదినేని సతీష్, మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, భూక్యా రమేష్, పూరేటి శ్రీను, వెంకటేశ్వర్లు, సిరిపురపు గోపాల్ రావు, పుల్లారావు, నర్వనేని కృష్ణ, వందనపు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# యాంకఫ్ చికెన్ కంపెని ఆధ్వర్యంలో ఉచిత చికెన్, గుడ్లు పంపిణి





బారులు తీరిన చికెన్ ప్రియులు..

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)– బర్డ్ ఫ్లూ వ్యాధి పై అవగాహన కలిగించే దిశలో యాంకఫ్ చికెన్ కంపెనీ ఆధ్వర్యంలో స్థానిక బిస్మిల్లా చికెన్ షాప్ వద్ద నిర్వహించిన ఉచిత చికెన్,ఎగ్ పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత చికెన్, ఎగ్ కార్యక్రమానికి చికెన్ ప్రియులు బారులు తీరి చికెన్ ఫ్రై, బాయిల్డ్ ఎగ్ లను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎం కాఫ్ చికెన్ కంపెనీ మేనేజర్, షేక్ మొహమ్మద్ అబ్దుల్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గు కృష్ణ దహన సంస్కారాలకు మున్నూరు కాపు సంఘం నాయకులు ఆర్థిక సహాయం



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన ముగ్గు కృష్ణ మంగళవారం మృతి చెందడంతో కృష్ణ దహన సంస్కారాలకు మున్నూరు కాపు నాయకులు రూ13 ,200 లు ఆర్థిక సహాయాన్ని మండల అధ్యక్షుడు కమటం వెంకటేశ్వరరావు చేతులమీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్లెలమడుగు మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక



అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)– స్థానిక జ్యోతిబా పూలే బాలుర పాఠశాలకు చెందిన కే అశోక్ కుమార్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. అశోక్ కుమార్ పాఠశాలలో 10వ తరగతి చదువుతుండగా ఎంపిక కాబడిన ప్రశంసా పత్రాన్ని జ్యోతిబా పూలే బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాణి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రేణుక రాణి మాట్లాడుతూ మా పాఠశాలకు చెందిన అశోక్ కుమార్ మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి, జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి వెళ్లడానికి ఎంతో కృషి చేశాడని ఎంతో పేద కుటుంబంలో జన్మించిన అశోక్ కుమార్ క్రీడలపట్ల, చదువు పట్ల అత్యంత ఆసక్తి కలిగి ఉంటాడని అన్నారు. మట్టిలో మాణిక్యం అన్నట్లుగా సాధారణ స్థాయి నుండి మ్యాట్ మీద ఆడే స్థాయికి ఎదిగినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కష్టపడే వ్యక్తిత్వం, ఆ వ్యక్తిత్వమే ఈరోజు రాష్ట్రస్థాయిలో ఎంపిక అయ్యేలా చేసిందని అందుకు మాకు మా సిబ్బందికి చాలా సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. అన్నారు. ఇందుకు పాఠశాల పీఈటి వసంత్ కూడా తన వంతు పాత్ర పోషించారన్నారు.

# జిల్లా నైపుణ్య కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



కొత్తగూడెం కలెక్టరెట్, సూర్య(మేజర్ న్యూస్)– జిల్లా నైపుణ్య కమిటీ సమావేశం చైర్మన్ జిల్లా కలెక్టర్ కన్వీనర్ జిల్లా ఉపాధి అధికారి ఇతర అధికారుల సమక్షంలో జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ అన్ని డిపార్ట్మెంట్స్ కూడా వారి వారి విభాగాల్లోని స్కీముల వివరాలు ఒక దగ్గర సేకరించి పాంప్లెట్స్ రూపంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని అదే విధంగా జిల్లాలో వ్యవసాయ రంగం పారిశ్రామిక రంగం అభివృద్ధిలో ఉంది కాబట్టి ఆయా రంగాలలో నైపుణ్య శిక్షణ ఇచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. అదే విధంగా పశు సంవర్ధక శాఖ కు సంబంధించి అనేక డైరీ బై ప్రొడక్ట్స్ పెంపొందిచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. ఐటీడీఏ పరిధిలోని ట్రైనింగ్ సెంటర్‌లలో కూడా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వచ్చే సమావేశం నాటికి అన్ని శాఖ అధికారులు పూర్తి స్థాయి నివేదికలతో రావాలని సూచించారు.

# ప్రజలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు, సూచనలు చేయండి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్






కొత్తగూడెం కలెక్టరెట్, సూర్య(మేజర్‌న్యూస్)– తీవ్రమైన ఎండ వడదెబ్బపై జిల్లా ట్రాన్స్‌ఫర్ట్ మీటింగ్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల వారి ప్రణాళికలను తీవ్రమైన ఎండ వడదెబ్బలకు ప్రజలు గురికాకుండా తీసు కోవలసిన జాగ్రత్తలను సిద్ధం చేసుకో వాలని సూచిం చారు. ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యవసరం ఉంటేనే తప్ప బయటకు రాకూడదని ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు బయటకు వెళ్లకూడదని సూచించారు.ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో గ్రీన్ షేడ్ నెట్స్ లేదా టెంట్స్ వేయించాలని త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రతి ఆశ వర్కర్స్ వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను తగినంత ఉంచుకొని ప్రజలకు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎండ తీవ్రతను ఎదుర్కొనుటకు తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్స్ పాంప్లెట్స్‌లను ఆవిష్కరించారు.వీటిని సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్, డి డబ్ల్యూ ఓ లెనినా, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి మధువరన్, ఇతర జిల్లా స్థాయి ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# హామీల అమలు ఇదేనా.....?

### ఉద్యోగ ఉపాధ్యాయులకు కోట్లలో బకాయి, పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యం

### బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – ఉపాధ్యాయ, ఉద్యోగుల యువత, పెన్షనర్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అనుసరిస్తుందని లక్ష్మీదేవి పల్లి మండల బిజెపి అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మంగళవారం ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్, ఉద్యోగులకు రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 14 ఏళ్ల పాలనలో ఏ వర్గ ప్రజలు కూడా సంతృప్తిగా లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఉద్దేశాపూర్వకంగానే నీరుగారుస్తున్నారే తప్ప ప్రజలకు న్యాయం చేసే దిశగా వ్యవహరించట్లేదని ఘాటుగా విమర్శించారు. పెండింగ్ డిఏలు,జిపిఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు తదితర బిల్లులు ఉద్యోగస్తులకు రొటీన్‌గా వస్తున్న విషయమే కానీ వాటిని కూడా చెల్లించకపోవడం వల్ల ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు, కోట్లలో ప్రభుత్వం బాకీ పడ్డారని తెలిపారు. అనంతరం బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డి ప్రచారంలో భాగంగా కారుకొండ, సీతారాంపురం, రేగళ్ల, లక్ష్మీదేవి పల్లి తదితరు ఏరియాలో సరోత్తమ్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు రాజేష్.రాము,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం చెల్లించాలని వినతి పత్రం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలు వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టం చెల్లించాలని న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం టేకులపల్లి మండల వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,అనంతరం మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని సింగ్య తండా, లచ్చ తండా,మంగళ తండ, చుక్కాలబోడు, బద్దు తండా, నంద్యా తండా, బేతంపూడి ,మద్దిరాల తండా, తుమ్మల చలక తదితర గ్రామాలలో మొక్కజొన్న పంట తీవ్రంగా నష్టపోయిందని, ఈ గ్రామాలలో సర్వే నిర్వహించి, ఎకరానికి రూ 50వేలు, రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించాలని ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏట్టి నరసింహారావు, గుగులోతు రామచందర్, నాయకులు భూక్య నర్సింగ్, మేకల వినోద్, ధరావత్ వెంకన్న, బిచ్చ, బోడా మంగీలాల్, బానోతు వెంకట్రాం, రైతులు పాల్గొన్నారు.

## ఈనెల 28న ఢిల్లీలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జాతీయ సదస్సు

### ఛలో ఢిల్లీ కరపత్రాలను విడుదల చేసిన నాయకులు




**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** – ఈనెల 28న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సును విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం జాతీయ సదస్సు కు చెందిన ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆ పార్టీ నాయకులు సమక్షంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తాము తీవ్రంగా నిరసిస్తూన్నామని అన్నారు. ఆర్ఎస్ఎస్,బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ.. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజంలకై పోరాడుదామన్నారు. ఈనెల ఢిల్లీలో జరుగుతున్న జాతీయ స్థాయి సదస్సుకు పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని జాటోత్ కృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోతు ధర్మ, మండల నాయకులు రాయల సిద్దు, పారుపల్లి బాబురావు, ఇరప రాజు, ధన్వంతరావు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జామాయిల్ తోటను దోచుకెళ్లిన దుండగులు

### ఫిర్యాదు చేసిన పట్టించుకోని పోలీసులు

### డైల్ 100 కు ఫోన్ చేసిన పట్టించుకోని ఎస్ఐ, సిఐ

### కేసును నీరుకార్చాలని చూస్తున్న పోలీసులు

### దళారులకు అండగా పోలీసులు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– టేకులపల్లి మండలం గంగారం పంచాయతీ లోని సంపత్ నగర్ గ్రామంనకు చెందిన సర్వేనెంబర్ 33/2/84, పట్టా నెంబర్ 670 లో గల 20 ఎకరాల సాగు భూమిలో గత 60 సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటూ పంటను పండిస్తున్నానని రైతు మద్దిపాటి వెంకటేశ్వరరావు మంగళవారం టేకులపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రితం జామాయిల్ తోటను వేసుకున్నానన్నారు. సాగు చేసుకుంటున్నా జామాయిల్ తోటను, ఏలూరు. కోటేశ్వరరావు, చిట్టిబాబులు శంకర్ అనే వ్యాపారితో ఈనెల 21 తేదీన సుమారు 20 మంది కూలీలతో రాత్రి సమయంలో నరికి ట్రాక్టర్లు తో రవాణా చేస్తున్నారని, సమాచారం రావడంతో రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను నిలిపి వేసినట్లు తెలిపారు. టేకులపల్లి మండలం సంపత్ నగర్ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు తన సొంత వ్యవసాయ క్షేత్రంలో గత కొద్ది సంవత్సరాలుగా జామాయిల్ తోటను పండిస్తున్నాడని తెలిపారు. రైతు స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడెం కు చెందిన వ్యక్తిగా, ప్రస్తుతం టేకులపల్లి మండలంలోని సంపత్ నగర్ నివాసం ఉంటూ, 20 ఎకరాల భూమిలో జామాయిల్ తోటను సాగు చేసి, మొదటి పంటను మూడు సంవత్సరాల క్రితం నరికి, రెండో పంట చేతికి రావడంతో ,కోతకు బేరగాళ్లను మాట్లాడుతున్న క్రమంలో ,తన తోటలో కొందరు తెలియని వ్యక్తులు జామాయిల్ తోటను నరికి ట్రాక్టర్లో తరలిస్తున్నారని, సమాచారం రావడంతో రైతు అక్కడికి వెళ్లి ట్రాక్టర్లను ఆపి విచారించగా, చింతోనిచెలక గ్రామానికి చెందిన ఏలూరు కోటేశ్వరరావు, సంపత్ నగర్ కు చెందిన కొమరం చిట్టిబాబు అనే ఇద్దరు వ్యక్తులు తోట తమదే అని, శంకర అనే వ్యాపారితో బేరం మాట్లాడుకుని, కూలీల సాయంతో జామాయిల్ మొక్కలు నరికించి ,రవాణా చేశారని తెలిపారు. ఈ విషయంపై కాంట్రాక్టర్ శంకర్ కు ఫోన్ చేయగా, ఆ భూమి యజమానులు ఏలూరు కోటేశ్వరావు ,చిట్టిబాబులు ఐదు లక్షల కుఅమ్మారని సమాధానం చెప్పినట్లు తెలిపారు. చిట్టిబాబుకి ఫోన్ చేయగా మీ మీద ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని, మీ అంత చూస్తామని, మీరు ఏమి చేయలేరని, మీరు ఎక్కడ నుంచో వచ్చి ,ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్నారని ,170 యాక్ట్ లో ఉన్న భూముల్లో ,మీరు ఎలా వ్యవసాయం చేస్తారని, నాకు రౌడీ మాములు ఇవ్వకపోతే, మీ అంత తెలుస్తాయని ,మీ భూములు కబ్జా చేస్తానని, బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై 100 కి ఫోన్ చేయగా పోలీసులు స్పందించలేదని తెలిపారు. తమ తోటలో అక్రమంగా కలపను నరికి తీసుకెళ్తున్న వారిపై స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ,పోలీసులు స్పందించలేదని, ఈనెల 21న సంఘటన జరిగిన, నేటి వరకు పోలీసులు కేసు నమోదు చేయకుండా, తాత్పర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తోటలో దొంగతనం జరిగితే పోలీసులు కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని, 100 డయల్ కు రెండు సార్లు ఫోన్ చేసిన, కనీసం సంఘటన స్థలానికి వచ్చి, బోడు పోలీసులు విచారించలేదని, తమ ప్రాణాలను, పోలీసులు పట్టించుకోకపోవడం ,వెనుక కారణం ఏంటని, రైతు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంత జరిగినా కూడా ఆ వ్యక్తులపై ఎలాంటి చట్టపరమైన, చర్యలు తీసుకోకుండా కేసు నమోదు చేయడంలో ,పోలీసులు వెనకాడడం వెనక, తమకు న్యాయం జరగదేమో అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు తన తోటను ధ్వంసం చేసి,దోచుకుని వెళ్తున్న దొంగలపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ,తనకు న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.


# కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో మార్చి 8న జరిగే జాతీయ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏ.నీరజ, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ. సుచరిత కొత్తగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, ఇన్సూరెన్స్ కంపెనీకు సంబంధించి సీనియర్ న్యాయవాదులు గాదె రామచంద్ర రెడ్డి, రావి విజయ్ కుమార్, ఏ.రాంప్రసాదరావు, వి.నాగిరెడ్డి, అంబటి రమేష్, రాజమల్లు, పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు సేకరణ చర్యలు వెంటనే చేపట్టాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)**– ఏజెన్సీ ప్రాంతంలో తూనికాకు సేకరణ చర్యలు వెంటనే చేపట్టాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, మండల కార్యదర్శి కొమరం శాంతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్ నరసింహారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలకు రెండవ పంటగా భావిస్తున్న తునికాకు సేకరణ చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని, 50 ఆకుల కట్టకు రూ 5లు చెల్లించాలని, గత బోనస్ బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తెల్లం రాజు, జగన్, మంగయ్య,ఆజాద్,పాపారావు,కిషిందరావు పాల్గొన్నారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి.- ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని రోళ్ళపాడుప్రభుత్వ పాఠశాలలో కష్టపడి ,కాకుండా ఇష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య విద్యార్థులకు మంగళవారం సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. అనంతరం పాఠశాల మెనూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రాంగణం అంతా పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోరం సురేందర్, ఇది గణేష్, బద్రు, ఖానా, లక్ష్మీనారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** పదవ తరగతి విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి రాబోయే పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గుండాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మునిగంటి కృష్ణయ్య సూచించారు. అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలను సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బాలరాజు, కళాశాల, పాఠశాల అధ్యాపక బృందం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దెల శివకుమార్ సతీమణి భౌతికకాయానికి నివాళులర్పించిన ఐఎన్ టీయుసి బృందం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** మద్దెల శివకుమార్ సతీమణి ఏస్తారా రాణి పార్థివ దేహానికి ఐఎన్ టీయుసి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ , వారి మిత్ర బృందం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజాక్ ఏస్తారా రాణి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించినవారిలో ఎండీ రజాక్, ఎస్ కె గౌస్,,కనుకుంట్ల శ్రీను,వాసు, సకినాల సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన రాయపాడు గ్రామస్తులు



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)** మణుగూరులోని ఎమ్మెల్యే పాయం స్వగృహం నందు మంగలవారం రాయపాడు గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి మండలపరిదిలోని రాయిపాడు గ్రామంలో నెలకొని ఉన్న పలు సమస్యల పై వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన పాయం త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పాయంను పూల బుకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండలం మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు రాయిపాడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరతగతిగా పరిష్కరించాలి





### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

### జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు సమావేశం మందిరంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశంను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసుల పురోగతిపై వివిధ పోలీస్ అధికారులతో పోలీస్ స్టేషన్ ల వారీగా అడిగి తగిన సలహాలు ఇచ్చారు. వారంట్ పెండింగ్ లో ఉన్న కేసులను త్వరతగతిగా అమలు పరచాలని నిందితులు దొరకని వారికి సంబంధించిన జామిన్ దార్లకు నోటీసులు ఇచ్చి కోర్టుకు పిలిపించాలని సూచించారు. కేసులలో సాక్ష్యం షెడ్యూల్ ఇచ్చిన కేసులలో కేసు ప్రాపర్టీని షెడ్యూల్ ప్రారంభించక ముందే కోర్టులో నమోదు /డిపాజిట్ చేయవలసి ఉంటుందని, రిపోర్టు వచ్చిన తదుపరి మాత్రమే అటు రిపోర్టుతో పాటు ఛార్జిషీట్ లు దాఖలు చేయాలని సూచించారు. పోలీస్ అధికారులు స్టేషన్ల వారీగా చార్జీషీట్లు నెలలో మొదటి వారం నుండి దాఖలు చేయాలని ఆఖరి వారంలో దాఖలు చేస్తే అదే నెలలో వెరిఫికేషన్ కు సమయం సరిపోదని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కోర్టులో కట్టుబడి కట్టే అకౌంట్ ఆఫీసర్ రూము, చాంబర్,నూతన కోర్టులను వారంలో పూర్తి చేయాలని, మణుగూరు కోర్టు రేనివేషన్,కోర్టు కాంపౌండ్, రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 8న జరగనున్న జాతీయ లోకాదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించుటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, న్యాయ మూర్తులు బత్తుల రామారావు, ఏ.సుచరిత, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, కొత్తగూడెం డిఎస్పి ఎండి. అబ్దుల్ రెహమాన్, ఇల్లందు, మణుగూరు డిఎస్పీలు, జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, భద్రాచలం, ఇల్లందు జైలు సూపరింటెండెంట్ లు, ఎస్సైలు కలెక్టర్ ఆఫీస్ సూపరింటెండెంట్ (తాసిల్దార్) శ్రీనివాస్,ఆర్ అండ్ బి అధికారులు, కోర్టు పిసిలు, నోడల్ ఆఫీసర్ జి. ప్రవీణ్ కుమార్ లైజాన్ ఆఫీసర్లు వీరబాబు అబ్దుల్ ఘని తదితరులు హాజరయ్యారు.

## జిల్లాస్థాయి రెజ్లింగ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో స్వర్ణం రజిత పథకాలు సాధించిన సెయింట్ జోసెఫ్ హైస్కూల్

### విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి..



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని ధన్ బాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న వి హర్షవర్ధన్, అబ్దుల్ అయాన్ ఈనెల 21న శ్రీ ఇంక్లైన్ స్పోర్ట్స్ గ్రౌండ్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో స్వర్ణం రజిత పథకాలు సాధించారు. ఈ పోటీల్లో మాస్టర్ వి హర్షవర్ధన్ 36 కేజీ విభాగంలో స్వర్ణం, మాస్టర్ అబ్దుల్ అయాన్ 36 కేజీ విభాగంలో రజిత పథకం సాధించాడు. 3వ తరగతి చదువుతున్న సిహెచ్ జైదీప్ ఈనెల 23న ఎంపవర్మెంట్ సెంటర్, హనుమాన్ బస్తీ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన ఉమ్మడి రాష్ట్ర తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఇన్విటేషన్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో మాస్టర్ సిహెచ్ జయదీప్ కాటా ఈవెంట్ లో( 8 సంవత్సల (గ్రూప్) స్వర్ణం సాధించాడు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ వీరిముగ్గురిని అభినందించారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీల్లో మరెన్నో పథకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల నైపుణ్యానికి సృజనాత్మకతకు ఎఫ్ ఎల్ ఎన్ బాలమేల కార్యక్రమం





### మండల విద్యాధికారి కే శాంతారావు

**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) -** పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థుల మేధస్సు, నైపుణ్యత సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎఫ్ఎల్ఎన్ బాలమేళా కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారి కే శాంతారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మర్కోడు కాంప్లెక్స్ స్థాయి ఎఫ్ఎల్ఎన్ బాలమేళా కార్యక్రమం మర్కోడు కాంప్లెక్స్ హెచ్ఎం బాబులాల్ అధ్యక్షతన నిర్వహించిన బాలమేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ శాంతారావు పాల్గొని బాలమేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలమేళా కార్యక్రమం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్నటువంటి సృజనాత్మకత, నైపుణ్య శక్తిని వెలికి తీయవచ్చునన్నారు. తదనంతరం కాంప్లెక్స్ లోనే ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల సామర్థ్యాలు తెలుగు గణితం సైన్స్ సబ్జెక్టులలో, విద్యార్థులు ఉపాధ్యాయులు సమిష్టిగా తయారుచేసిన బోధనోపకర సామాగ్రిని ప్రదర్శించారు. విద్యార్థుల పర్ఫామెన్స్ లో కాంప్లెక్స్ లో కనబరిచిన పాఠశాలలగా మర్కోడు ఎంపీపీఎస్, ఆశ్రమ, సుద్దరేవు జిపిఎస్, యలక బంధం జిపిఎస్, కర్ణేగూడెం, చంద్రాపురం ఎంపీపీఎస్, జిపిఎస్ జిన్నెలగూడెం, నడిమిగూడెం, దొంగతోగు ఎంపీపీఎస్ పాఠశాలల విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనపరచడంతో బహుమతి అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలగా మొదటి స్థానంలో కర్ణేగూడెం ఎంపీపీఎస్ రెండవ స్థానం లొద్దిగూడెం ఎంపీపీఎస్, మూడవ స్థానం జిపిఎస్ యలక బంధం పాఠశాలలను సెలెక్ట్ చేశారు. అలాగే విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయులు పనితీరును ఎంఈఓ అధికారి పాఠశాలకు గ్రేడులను ఇస్తూ ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను, విద్యార్థులకు బహుమతులు అందించారు. తదనంతరం మర్కోడు కాంప్లెక్స్ పరిధిలోని అడవి రామవరం పాఠశాలలో మూడు సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన సత్యనారాయణ, మూడు నెలలు కొనసాగిన చారి ఉపాధ్యాయులు 317 జీవో ప్రకారం బదిలీలో భాగంగా ఖమ్మం జిల్లాకు బదిలీ కావడంతో వారిని ఉపాధ్యాయుల బృందం సన్మానం చేసి షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మైలారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య, మర్కోడు ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగ్గి రామకృష్ణ,నాగేశ్వరరావు, శ్రీనివాస్, మోహన్ బాబు, రాందాస్, ఇస్లావత్ హతిరాం, నరేష్, సురేష్,హరినాథ్, రమేష్, రేణుక, సమ్మక్క, బొజ్జా,రవి, బద్రు, రాజా,చందరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైన్ షాప్‌ని సీజ్ చేసి మద్యం గోడెంను సీజ్ చేయకుండా వదిలేసిన ఎక్సైజ్ అధికారులు






### ఎలక్షన్ కోడ్ ని ఉల్లంఘించి మద్యం సరఫరా చేసిన సిండికేటుగాళ్లు

### దగ్గరుండి ఎక్సైజ్ అధికారులు అమ్మించిన వైనం!

### వివరణ ఇవ్వని ఎక్సైజ్ ఎస్ ఐ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్రవ్యాప్తంగా ఒక్క రూల్ టేకులపల్లి మండలానికి ఒక్క రూల్ .. ప్రభుత్వ ఆదేశాలు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు లెక్కలేదు అన్నట్టుగా ఎక్సైజ్ అధికారులు ప్రవర్తిస్తున్నారని మండిపడుతున్న మండల ప్రజలు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇటు ప్రభుత్వం అటు ఎలక్షన్ కమిషన్ మంగళవారం సాయంత్రం నాలుగు గంటల లోపు వైన్ షాపులను క్లోజ్ చేయాలని ఆదేశించినప్పటికీ ఇల్లందు ఎక్సైజ్ అధికారులు మాత్రం వైన్ షాపులను సీజ్ చేసి మద్యం గూడెం ను మాత్రం దగ్గరుండి బెల్టు షాపులకు మద్యం సరాపర చేయించారు. ఎక్సైజ్ అధికారులు తమ వాటన్ని తీసుకొని సిండికేటు గాళ్ళకు అండగా నిలిచారని మండల ప్రజలు ఆరోపిస్తూ అధికార యంత్రాంగంపై మండిపడ్డారు. ఎక్సైంజ్ ఎస్ఐ అచ్చయ్య ని వివరణ కోరగా నేను వైన్ షాపులను సీజ్ చేయడానికి రాలేదని కానిస్టేబుల్లు వచ్చారని నేను పూర్తి సమాచారం తెలుసుకుంటానని అన్నారు.

## ఘనంగా సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 50వ వార్షికోత్సవ వేడుకలు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి మహిళా డిగ్రీ , పీజీ కళాశాలలో 50వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ (ఈ, ఎం), డి. సత్యనారాయణ, గౌరవ అతిథిగా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్, సింగరేణి కాలరీస్ విచ్చేశారు. ఈ కార్యక్రమం ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించ బడినది. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా శారద కళాశాలలోని ప్రధానమైన అంశాలతో కూడిన 40 పేజీల వార్షిక నివేదికను వివరించారు. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, కరస్పాండెంట్ కే. సునీల్ కుమార్, అధ్యక్ష వ్యాఖ్యలను సమర్పించారు. కార్యక్రమంలో జి.శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి పలు ఉదాహరణతో వారికి ప్రోత్సాహకరమైనటువంటి సమాచారాన్ని అందజేశారు. సెక్రెటరీ గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్తులో నూతన తరానికి ఉపయోగపడేటువంటి పలు రకాల కొత్త కోర్సులను కళాశాలలో ప్రవేశపెట్టనున్నట్లుగా వివరించారు.పలు రకాల ప్రోత్సాహకరమైన టువంటి వ్యాఖ్యలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డి. హరిణి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాలకు ఉన్నటువంటి పూర్వ వైభవాన్ని, కళాశాలతో వారికున్న అనుబంధాన్ని గురించి గుర్తు



చేసుకున్నారు. ఈ కళాశాలలోని విద్యార్థుల అభివృద్ధిలో మన సి అండ్ ఎం డి ఎన్. బలరాం నాయక్ ఎప్పుడు ముందుంటారని, అందుకు అనుగుణంగానే కళాశాలలో ఇంగ్లీష్ ల్యాబ్ ను ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు. కాలేజీ డెవలప్మెంట్ కి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎప్పుడు ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలియజేశారు. విద్యా, సహ పాఠ్యాంశాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభను కనపరచిన డిగ్రీ, పీజీ విద్యార్థులకు ముఖ్య అతిథి గౌరవ అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేసారు.అనంతరం ముఖ్యఅతిథి గౌరవ అతిధులను సత్కరించి వారికి జ్ఞాపికలను అందజేసారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. వందన సమర్పణ జాతీయ గీతాలాపనతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాలు..





**లక్ష్మీదేవి పల్లి సూర్య (మేజర్ న్యూస్) :** గ్రామం లోని ప్రతి ఒక్కరు తో పాటు, పశు పక్షాదులు, పాడి పంటలు సమృద్ధి గా పండేందుకు గ్రామ దేవత గా శ్రీ ముత్యాలమ్మ తల్లి ప్రతి ఒక్కరు ని కాపాడుతుంది. మంగళవారం తెలగ రామవరం గ్రామం లోని శ్రీ సీతా రామ లక్ష్మణ హనుమాన్, శ్రీ ముత్యాలమ్మ, బొడ్రాయి ల తృతీయ వార్షికోత్సవ ము లో భాగం గా మూడవ రోజు అత్యంత ఘనంగా ముత్యాలమ్మ బోనాలు నిర్వహించడం జరిగింది. ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు ముత్యాలమ్మ తల్లికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, మహిళలు, గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



## మార్చి 9 న జననేత కాసాని ఐలయ్య సంస్మరణ సభ

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్




**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** మార్చి 9 వ తేదీన పీడిత ప్రజల ప్రియతమ నేత స్వర్గీయ కాసాని ఐలయ్య సంస్మరణ సభ ఏర్పాటు చేస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేనీ సుదర్శన్ రావు తెలిపారు. స్థానిక మంచికంటి భవన్ లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం పరితపించిన వ్యక్తి కాసాని అని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జిల్లా నాయకుడిగా పార్టీ నిర్మాణానికి విశేషమైన కృషి చేశారని తెలిపారు.ప్రత్యేకించి ఇళ్ల స్థలాల పోరాటాలు నిర్వహించి వేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాసాని కృషి మరువలేనిది అని కొనియాడారు. కాసాని జీవితం ఆయన వ్యక్తిత్వం కమ్యూనిస్టు నాయకుడిగా ఆదర్శ వంతమైన జీవితాన్ని గడిపిన జీవిత విశేషాలను నేటి తరానికి వివరించడం భవిష్యత్ లో కాసాని స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి సన్నద్ధం చేయడానికి సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు అఖిలభారత మరియు రాష్ట్ర నాయకత్వం హాజరవుతారనీ అన్నారు.అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఈదురుగాలులు అకాల వర్షాలు కారణంగా పంట నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని,అధికారులు క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించి నష్ట పరిహారం అంచనా వేయాలని కోరారు. తిరిగి పంట వేయడానికి అవసరమైన పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజె రమేష్ ఎం జ్యోతి ఎంబి నర్సారెడ్డి లిక్కి బాలరాజు కారం పుల్లయ్య రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, కొండపల్లి శ్రీధర్, యస్ సి నభి, దొడ్డా రవి, పద్మ, వీర్ల రమేష్, గడ్డం స్వామి, భూక్యా రమేష్, యాస నరేష్, సాంబశివ, మొరాంపూడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఫారెస్ట్ ఏజీఎంను సన్మానించిన నర్సరీ కార్మికులు

### కృతజ్ఞతలు తెలియజేసిన ఏఐటీయూసీ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) –** సింగరేణి నర్సరీ కార్మికులకు మార్చి ఒకటో తేదీ నుండి జీవో ప్రకారం కనీస వేతనాలు అమలు, చట్టబద్ధమైన 8.33 బోనస్, సీఎంపిఎఫ్, మెడికల్ సౌకర్యం, బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లింపు తదితర అమలకు విశేషమైన కృషిచేసి సర్కులర్ విడుదల కావడానికి పాటుపడిన సింగరేణి ఫారెస్ట్ ఏజీఎం డబ్ల్యు వివేక్ బాబు కి మంగళవారం కొత్తగూడెం ఫారెస్ట్ ఆఫీసులో నర్సరీ కార్మికులు కృతజ్ఞతలు తెలియజేసి, సన్మానము చేసారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్–ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్టొఫర్ లు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి సింగరేణిలో ఇతర విభాగాల కార్మికుల మాదిరిగా నర్సరీ కార్మికుల హక్కుల కోసం చేసిన అనేక పోరాటాల ఫలితంగా సింగరేణి ఫారెస్ట్ అధికారులు, సింగరేణి ఉన్నతాధి,కారులు కృషి ఫలితంగా నేడు నర్సరీ కార్మికులు హక్కులను సాధించుకొని విజయం సాధించారని తెలిపారు. భవిష్యత్తులో కార్మికులు పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవడానికి ఇది ఒక నిదర్శనం అని తెలిపారు. నర్సరీ కార్మికులకు కనీస వేతనాల సర్కులర్ సింగరేణి ఉన్నతాధికారులతో సంప్రదింపులు చేసి ఒక రూపం తీసుకువచ్చిన సింగరేణి ఫారెస్ట్ ఏజీఎంకి, వారి సహచర అధికారులకు ఏఐటీయూసి తరపున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నర్సరీ కార్మికులు ఈ శారద,పి రమాదేవి,ఓ రమా, ఎం జ్యోతి, జి లీనా, కే కమల తదితరులు పాల్గొన్నారు.

# క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా)లో కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలో అవగాహన







**11 రకాల కీలక ఖనిజాల ఉత్పత్తికి పరస్పర సహకారం**

**తెలంగాణ-క్వీన్స్ ల్యాండ్ ల సంయుక్త మైనింగ్ కు నోడల్ ఏజెన్సీగా సింగరేణి**

**సింగరేణిలో అధికోత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికత, శిక్షణలో క్వీన్స్ లాండ్ సహకారం**

**క్వీన్స్ ల్యాండ్ రాష్ట్ర ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు**

**కీలక ఖనిజాలు, మైనింగ్ రంగంలో తెలంగాణకు పూర్తి సహకారం - క్వీన్స్ లాండ్ మంత్రి రోస్ బేట్స్**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** భారతదేశంలో కీలక ఖనిజాల మైనింగ్ లో తెలంగాణ రాష్ట్రం ప్రధాన భూమిక పోషించనుందని, ఈ నేపథ్యంలో క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా) ప్రభుత్వంతో కీలక ఖనిజాల టెక్నాలజీ, మైనింగ్ రంగంలో పరస్పర సహకారం, భాగస్వామ్యానికి ముందడుగు వేయడం గొప్ప శుభ పరిణామమని, ఇది తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిపోనున్నదని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి క్వీన్స్ లాండ్ బృందానికి తన అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం క్వీన్స్ ల్యాండ్ (ఆస్ట్రేలియా) రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి రోస్ బేట్స్, ఆ రాష్ట్ర అధికారుల బృందంతో నిర్వహించిన కీలక ఖనిజాల ఉత్పత్తి, వ్యాపార విస్తరణ అవకాశాల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలో విద్యుత్ వాహనాలు సోలార్ విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ లకు విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ రంగానికి అవసరమైన వనడియం, కోబాల్ట్, ఇండియం, క్రోమియం, టైటానియం వంటి 11 రకాల కీలక ఖనిజాలు ఎంతో అవసరమై ఉన్నాయని, ఇప్పటివరకు ఈ కీలక ఖనిజాలను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. అయితే ఈ ఖనిజాల లభ్యత క్వీన్స్ లాండ్ లో అధికంగా ఉన్నందున వీటి ఉత్పత్తి, విక్రయానికి పరస్పర లబ్ధి చేకూరే వ్యాపార ఒప్పందంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం 2029-30 నాటికి 20,000 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యాన్ని సాధించడం ద్వారా దేశానికే అదర్శప్రాయంగా నిలవాలని ప్రణాళికలు అమలు జరుపుతోందని, ఈ విషయంలో క్వీన్ లాండ్స్ సహకారం తీసుకునే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం మరియు క్వీన్స్ ల్యాండ్ మధ్య సంయుక్త మైనింగ్, మినరల్ వ్యాపారానికి సింగరేణి సంస్థ ఒక నోడల్ ఏజెన్సీగా నియమిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే క్వీన్స్ లాండ్స్ తో రక్షణకు సంబంధించి సిమ్టార్స్ తో, మైనింగ్ మరియు టెక్నాలజీకి సంబంధించి సి.ఎస్.ఐ. ఆర్.ఓ. తదితర సంస్థలతో ఒప్పందాలు చేసుకొని సేవలు పొందుతుందని, ఇప్పుడు క్వీన్స్ ల్యాండ్ మంత్రి సమక్షంలో కీలక ఖనిజాల వెలికితీత, భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలు సాంకేతికత, రక్షణ పెంపుదలకు, వెంటిలేషన్ మెరుగుదల, ఎక్కువ లోతులో ఉన్న బొగ్గు నిల్వల తవ్వకానికి సంబంధించి ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై పరస్పర అవగాహనతో వ్యాపార ఒప్పందం కోసం ముందుకు పోతుందన్నారు. త్వరలోనే పై అంశాలపై అధ్యయనం, అవగాహన కోసం సింగరేణి నుంచి బృందాన్ని క్వీన్స్ లాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో క్వీన్స్ ల్యాండ్ ఆర్థిక వాణిజ్య శిక్షణ, ఉపాధి శాఖ మంత్రి రోస్ బేట్స్ మాట్లాడుతూ మైనింగ్ రంగంలో అపారమైన అనుభవం ఉన్న సింగరేణితో ఇప్పటికీ తమతో గల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. కీలక ఖనిజాలైన కోబాల్ట్, టైటానియం, గ్రాఫైట్, క్రోమియం, టంగ్ స్టన్, యాంటీమోనీ, రీనియం, ఇండియంతో పాటు రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక ఖనిజాలను తమతో కలిసి ఉత్పత్తి చేయడానికి ఉమ్మడి భాగస్వామ్యంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. సౌర విద్యుత్, పవన విద్యుత్ రంగాలలో తమ తరఫున పూర్తిగా సహకరిస్తామన్నారు. తెలంగాణ-క్వీన్స్ లాండ్ రాష్ట్ర తమ మైనింగ్ మరియు మినరల్ వనరుల సద్వినియోగ వ్యాపారాలకు నోడల్ అధికారులను నియమిస్తామని శ్రీమతి రోస్ బేట్స్ తెలిపారు. మార్చి నెలలో క్వీన్స్ లాండ్ లో పెద్ద ఎత్తున నిర్వహించే వ్యాపార సదస్సుకు రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం పలికారు. ఈ సమావేశానికి సింగరేణి సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలు అవకాశాలు అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఆస్ట్రేలియా మంత్రి రోస్ బేట్స్ తో పాటు క్వీన్స్ లాండ్ ప్రభుత్వ చీఫ్ ఆఫ్ స్టాఫ్ మైఖేల్ నెగెర విచ్, వాణిజ్య పెట్టుబడుల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జస్టిన్ మెక్ గోవాన్, సౌత్ ఏషియా పెట్టుబడుల సీనియర్ కమిషనర్ అభినవ్ భాటియా, సౌత్ ఏషియా సీనియర్ డైరెక్టర్ శ్రీ మునిష్ కౌశల్, సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవెంట్ , జీఎం కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి. పి. మనోహర్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ డి.రవి ప్రసాద్ పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ అన్నపూర్ణాసమేత కాశీ విశ్వేశ్వరస్వామివారి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవములు ప్రారంభం





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనంగా నిర్మాణం చేయబడిన శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని త్రయాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవం, ఆలయ పక్షోత్సవములు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారిచే మంగళవారం ప్రారంభించబడినవి. ఈనెల 25.నుండి 27 వరకు మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవోపేతముగా నిర్వహించబడును. ఈ కార్యక్రమములో భాగంగా మంగళవాయిద్యములతో మంగళతోరణాలంకరణ, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ ఆలయ పక్షోత్సవ మహోత్సవం సందర్భంగా ప్రతిష్టా మూర్తులకు సంప్రోక్షణ, అభిషేకములు నిర్వహించబడినవి. అనంతరం శ్రీ స్వామివారి కళ్యాణమునకు పసుపుకొట్టుట, తలంబ్రాలు కలుపుట, శ్రీ స్వామివారిని, అమ్మవారిని పెండ్లి కుమారుని, పెండ్లి కుమార్తెను చేయుట తీర్థప్రసాద వినియోగం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సహాయ కమీషనర్ ఎం. వీరస్వామి, దేవాదాయ-ధర్మాదాయ శాఖ, ఖమ్మం జిల్లా వారు మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. సాయంత్రం అంకురారోహణ, మంటపారాధన, అగ్రిప్రతిష్ఠాపన, మూలమంత్రహోమములు, నీరాజన మంత్రపుష్పం తీర్థప్రసాద వినియోగం జరిగినవి. ఇట్టి ఉత్సవములు ఖమ్మంకు చెందిన బ్రహ్మశ్రీ అవధానుల శివసంతోషోశర్మ ఆధ్వర్యంలో ఋత్వికులచే, దేవస్థాన అర్చకులచే నిర్వహించబడుచున్నవి. "ఈ సందర్భంగా 100 మంది మహిళ భక్తులు పసుపు కొట్టు కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా బుధవారం ఉదయం "గణపతిపూజ, శ్రీ స్వామివారికి అభిషేకములు, అష్టోత్తరపూజ, మహాన్యాసపారాయణం, సాయంత్రం 3.30 గంటలకు రుద్రహోమం మరియు మృత్యుంజయ హోమం నిర్వహించబడును. ఈ హోమంలో పాల్గొనువారు రూ.1516/- లను చెల్లించగలరు. రాత్రి 7 గం?లకు శ్రీ స్వామివారి, అమ్మవారి ఉత్సవమూర్తులను వాహనములపై కళ్యాణ మండపమునకు తీసుకువచ్చుట, రాత్రి 11.30 ని?లకు శ్రీ స్వామివారి కళ్యాణం, రాత్రి 12.00 గం?లకు లింగోద్భవకాలంలో అభిషేకం నిర్వహించబడును. శ్రీ స్వామివారి కళ్యాణ పీటలపై కూర్చునే దంపతులు రూ.1120/- లను చెల్లించి తమ పేరును నమోదు చేసుకోగలరు.

# ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి గుమ్మడికి లేదు

**ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు**



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్న్యూస్)-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యకు లేదని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు అన్నారు. మంగళవారం ఇల్లెందు ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవాలంటే మాజీ ఎమ్మెల్యేగా ఒక విధానం ఉంటుందని ఆ విధానాన్ని పక్కకు పెట్టి ఎవరోమిత్రుల సహాయంతో ఫోటో తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై గుమ్మడి నరసయ్య బురదల్లి ప్రయత్నం చేస్తున్నాడన్నారు. గతంలో ఆయన కుమార్తెకు ఎమ్మెల్యే టికెట్ కోసం టిఆర్ఎస్ పార్టీతో మంతనాలు జరిపాడని, ఈ క్రమంలో టిఆర్ఎస్ పార్టీతో కుమ్మక్కై ఈ విధంగా ఆరోపణలు చేస్తున్న గుమ్మడి నరసయ్య మాస్ లైన్ పార్టీలో ఉన్నాడా లేక టిఆర్ఎస్ పార్టీ వారి సాయంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాడన్నారు. గుమ్మడి నరసయ్య హయాంలో ఏ అభివృద్ధి చేశాడోఅక్కడున్న ప్రజలను అడుగుతే తెలుస్తుందన్నారు. ఇల్లందు నియోజక వర్గంలో గుమ్మడి నరసయ్య జీవితం ధారపోసాడని అభివృద్ధి చేశాడని పేర్కొంటున్న మాసులై ను పార్టీ శ్రేణులు ఇప్పటికీ ఆదివాసిగూడలైన పోలారం మర్రిగూడెంలో టిఆర్ఎస్లో ఎమ్మెల్యేగా ఉన్న కోరం కనకయ్య ఆధ్వర్యంలోనే విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు జరిగిందనేది తెలుసుకోవాలన్నారు.ఐదుసార్లు ఎమ్మెల్యే గెలిచినా గుమ్మడి నరసయ్య ముఖ్యమంత్రి పై అనవసర వ్యాఖ్యలు చేయొద్దని హితవు పలికారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు విద్యుత్ సౌకర్యం, రూ 500 లకే గ్యాస్ బండ సౌకర్యం, రైతు భరోసా, ఆత్మీయ భరోసా తదితర కార్యక్రమాలు చేపట్టామని, మార్చిలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని చేపట పోతున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీని వందకు రెండు వందల శాతం అమలు చేసి తీరుతామన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాటి బిక్షం, ఇల్లందు మండల ప్రజా పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి సైదులు, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి కృష్ణ, బాలాజీ నగర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పాయం స్వాతి, సుదిమల్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అరేం కిరణ్ కి తదితరులు పాల్గొన్నారు.

